సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం | 10 | మార్చి | 2025 | పేజీలు : 16



## భక్త జనంతో మల్లన్న దేవస్థానం



2 లో





- అధికారులు క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను పరిశీలించాలి
- జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను అనుకున్న సమయంలో పూర్తి చేయాలి
- రానున్న మహా మేడారం జాతరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి సీతక్క

### కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే

# చర్యలు తప్పవు

ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 9 (మేజర్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులలో అన్ని శాఖల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత సమయం లోపు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ఆదివారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్

మిగతా 2లో..

## సాగునీరు, తాగునీటికి ఇబ్బంది రావద్దు

- యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక
- కలెక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలి
- వరంగల్ ఇన్చార్జి మంత్రి పొంగులేటి



2 లో



2 లో

## వరంగల్ పోలీస్ ఎవర్ విక్టోరియస్

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

## స్పందించారు.. కానీ...ప్రమాద హెచ్చరికలు మరిచారు

'సూర్య' కథనానికి స్పందన



3 లో

# డెత్ గేమ్....



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 09, మేజర్ న్యూస్ సూర్య , అన్ లైన్ ఆటల ఊబిలో యువత కూరుకు పోతుంది. లక్షల్లో నష్టపోతున్నా బయటకు రాలేక అప్పులు తీర్చలేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయనే వ్యాఖ్యలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వ్యక్తం అవుతున్నాయి. చేతిలో స్మార్ట్ ఫోన్ ఉండడం తో సరదాగా గేమ్స్ మొదలు పెట్టి ఆ తరువాత వ్యసనంగా మార్చుకుంటున్నారు. ఒక్కో సారి డబ్బులు

మిగతా 2లో..

- యువత ఉసురు తీస్తున్న ఆన్ లైన్ గేములు
- లక్షల్లో నష్టపోతున్నా బయటకు రాలేని బలహీనత
- అప్పులు తీర్చలేక ఆత్మహత్య...?
- రోడ్డున పడుతున్న కుటుంబాలు



# సాగునీరు, తాగునీటికి ఇబ్బంది రావద్దు



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ మార్చి 9, మేజర్ న్యూస్ సూర్య: వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఉమ్మడి వరంగల్ జిల్లాలో సాగునీరు తాగునీరుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు . ఆదివారం రాత్రి తన నివాసంలో వరంగల్ జిల్లా మంత్రి, రాష్ట్ర అటవీ శాఖా మంత్రి కొండ సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి తో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, కలెక్టర్ లతో మంత్రిగారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల సలహాలు తీసుకోని వ్యవసాయానికి త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇరిగేషన్ కు సంబంధించి సోమవారం నాడు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దగ్గర సమావేశం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మరింత వేగం పెంచాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా యుద్ధ ప్రతిపాదికన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రెండు, మూడు రోజుల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల ను నిర్మించి ఇవ్వడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వ లక్ష్యాలకు, ఆలోచనల ప్రకారం కలెక్టర్లు పనిచేయాలి.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో కలెక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పై కలెక్టర్లకు ఏమైనా సందేహాలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలని, కాలయాపన చేయకూడదు. లబ్ధిదారుల ఎంపికలో స్థానిక శాసన సభ్యుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకొని కలెక్టర్ లే తుది నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. ఎంపికలో నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిర్మాణం పూర్తి అయిన 2 బి హెచ్ కే ఇండ్ల కు లబ్ధిదారులను ఎంపిక చేయాలని, అసంపూర్తిగా ఉన్న వాటిని కాంట్రాక్టర్లు పూర్తి చేయని పక్షంలో లబ్ధిదారులే పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని సాగునీరు, త్రాగునీరుకు ఎలాంటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వరంగల్ జిల్లాలోని ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు, ఇన్నర్ రింగురోడ్డు కు భూసేకరణ ను వేగవతం చేయాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, కడియం కావ్య, శాసనసభ్యులు దొంతు మాధవరెడ్డి , కడియం శ్రీహరి, మురళి నాయక్, రామచంద్రనాయక్, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

### అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న

## ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు

తొర్రూర్మార్చి 9మేజర్ న్యూస్ (సూర్య): అక్రమ ఇసుక రవాణా చేస్తున్న కర్కాల అరిపిరాల గ్రామానికి చెందిన నాలుగు ట్రాక్టర్లను తొర్రూర్ పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. కర్కాల గ్రామంలోని పాలేరు వాగులో ఆదివారం సాయంత్రం సుమారు7:30 గంటల ప్రాంతంలో ట్రాక్టర్లలో ఇసుక నింపుతున్నారనే సమాచారం మేరకు పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్టు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి..

రవి చందర్ లతో కలసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని, క్రింది స్థాయి నుండి ఉన్నత అధికారుల వరకు ప్రతి పనిని పరిశీలించాలని సూచించారు. గ్రామాల్లో చేపడుతున్న పనితో పాటు జిల్లా స్థాయిలో చేపడుతున్న పనులను సంబంధిత అధికారులు నిత్యం పరిశీలించి నాణ్యతతో కూడిన పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి 100 కిలోమీటర్లు ఉండటం పాటు, గోదావరి పరిహక ప్రాంతం 100 కిలోమీటర్లు ఉందని, పలు ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల నుండి చేపట్టిన పనులను నాణ్యత లోపించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రస్తుత వేసవికాలంలో గ్రామాలలో మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా సంబంధిత అధికారులు ముందస్తు ప్రాణాలిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని దానికి అనుగుణంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, సాగు నీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఐటీడీఏ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రానున్న మహా మేడారం జాతరను పురస్కరించుకొని చేపట్టనున్న పనులపై అధికారులు అంచనాలు తయారు చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు




కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పలు రకాల పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయని పక్షంలో చర్యలు తప్పవని, ఈ విషయంలో సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని మంత్రి తెలిపారు. వేసవి కాలం మూసే వరకు జిల్లాలోని పలు గ్రామాలకు పలు శాఖల ద్వారా చేపట్టిన పనులను రెండు నెలల కాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలలో మంచి నీటిని సరఫరా చేసే ట్యాంకులను శుభ్రం చేయాలని, గ్రామాలలోని చెరువు కుంటలలో నీరు లేని సమయంలో వాటికి అవసరమైన మరమ్మతులను చేపట్టాలని, ప్రతి చెరువు కుంటను సాగునీరు, త్రాగునీరుకు అనుకూలంగా ఉండే విధంగా పనులు చేయాలని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ వెంకటేష్, ఆర్ అండ్ బి, పిఆర్, ట్రైబల్ వెల్ఫేర్, నేషనల్ హైవే, ఆర్ డబ్ల్యుఎస్, ఇర్రిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.జ



## వరంగల్ పోలీస్ ఎవర్ విక్టోరియస్

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 9, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ ఎవర్ విక్టోరియస్ని ,ఇక్కడ పనిచేయడం సంతృప్తినిచ్చిందని బదిలీపై వెళ్ళుతున్న పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్కు బదిలీ పై వెళ్ళుతున్న అంబర్ కిషోర్ ఝా తో పాటు, సిఐడి ఎస్పీగా బదిలీ అయిన ఈస్ట్జోన్ డిసిపి రవీందర్ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులు ఆదివారం ఘనంగా సన్మానించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, బదిలీపై వెళ్తున్న అంబర్ కిషోర్ ఝా తో పాటు డిసిపి రవీందర్లను పుష్పాగుచ్ఛాలు అందజేసి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వరంగల్ జిల్లాతో ఆరు సంవత్సరాల అనుబంధం ఉందని తెలిపారు. ఒఎస్డీగాను, ఎస్పీగా ఇక్కడే పనిచేయడంతో పోలీస్ కమిషనర్గా కుడా వరంగల్లో పనిచేయడం చాలా సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. నేరస్థులను పట్టుకోవడం వరంగల్ పోలీసులు దిట్టయని, ఎలాంటి పని అయిన దానిని విజయవంతంగా పూర్తి చేయడంలో వరంగల్ పోలీసుల ప్రత్యేకతని, రాణిరుద్రమ దేవి పాలించిన ఈ నెలపై పనిచేసినందుకు నేను గర్వపడుతున్నాని పోలీస్ కమిషనర్ తెలిపారు. డిసిపి రవీందర్ మాట్లాడుతూ ఈస్ట్జోన్ డిసిపిగా పనిచేయడం సంతృప్తి కలిగించిందని అన్నారు. ఇక్కడి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం ఇక్కడి పోలీసుల ప్రత్యేకతని డిసిపి తెలిపారు.

**పూల వాహనంలో అంబర్ కిషోర్ ఝా కు ఘనంగా వీడ్కోలు...**

బదిలీపై వెళ్ళుతున్న పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను సుందరంగా పూలతో అలంకరించిన పోలీస్ వాహనాన్ని డిసిపి స్థాయి నుండి కానిస్టేబుల్ వరకు త్రాడుతో వాహనాన్ని లాగుతూ గౌరవంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, అంకిత్కుమర్, ఏఎస్పీ చైతన్య, అదనపు డిసిపిలు రవి, సురేష్కుమార్తో పాటు, ఏసిపిలు,ఇన్స్పెక్టర్లు,ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్ మరియు పరిపాలన విభాగం సిబ్బంది పాల్గోన్నారు.

## డెత్ గేమ్....




మొదటి పేజీ తరువాయి..

వస్తుండడంతో మరింత డబ్బు సులభంగా సంపాదించొచ్చనే భావనతో అప్పులు తెచ్చి మరీ ఆడుతుండగా ఆ తరువాత డబ్బు రావడం లేదు. దీంతో పోయిన చోటే వెతుక్కోవాలనే ఆశతో మరిన్ని అప్పులు చేస్తూ తీర్చే మార్గం లేక బలవన్మరణానికి పాల్పడుతున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అ యితే నేడు పల్లె, పట్నం తేడా లేకుండా అన్ని ప్రాంతాలల్లో యువత పొద్దస్తమానం చేతిలో సెల్ ఫోన్ పట్టుకుని అన్ లైన్ ఆటల్లో మునిగి తేలుతోందనే వ్యాఖ్యలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వ్యక్తం అవుతున్నాయి. కొందరు విద్యార్థులు కూడా అన్ లైన్ గేమ్ లకు ఆలవాటు పడి చదువులను నాశనం చేసుకుంటున్నారనే వ్యాఖ్యలు ఉమ్మడి జిల్లా వ్యా ప్తంగా వ్యక్తం అవుతున్నాయి. అన్ లైన్ ఆటలతో సులువుగా డబ్బులు సంపాదిం చుకోవచ్చంటూ సోషల్ మీడియాలో వస్తున్న యాడ్స్ వాళ్ల ను ఆటు వైపు మరలేలా చేస్తున్నాయి. లేని ఆశలకు పోయి ఆన్ లైన్ గేముల్లో లక్షలు తగలేస్తున్నారు. అప్పులు చేసి మరి ఆడుతున్నారు. తాము నష్టపోతున్నామని తెలుసుకునే వరికి అప్పులు పెరిగి పోయి ఆస్తులకు ఎసరు పెడుతున్నారు. ఈ క్రమంలో కన్న వారితో గొడవలకు దిగుతు న్నారు. ఇంకొందరు కుటుంబ సభ్యులకు సమాధానం చెప్పలేక, అప్పులు తీర్చే మార్గం కానరాక ఆత్మహత్య లకు పాల్పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఇటీవల కాలంలో ఆత్మహ త్య చేసుకున్న కొందరు యువకుల కేసులను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతోంది.

### ఆన్ లైన్ ఆటల ఊబిలో...

స్మార్ట్ ఫోన్ల రాకతో సాంకేతిక పరిజ్ఞానం అందరికి అందుబాటులోకి వచ్చింది. ఆర చేతిలో ప్రపంచం కనబడుతుంది. విద్య , ఉద్యోగం , ఉపాధి ... ఇలా ప్రతి దానికి స్మార్ట్ ఫోన్ల ను వినియోగిస్తున్నారు. అయితే ప్రతి దానికి స్మార్ట్ ఫోన్ల ను వినియోగిస్తున్నారు. సులువుగా డబ్బులు సంపాదించవచ్చనే ప్రచారంతో యువత, విద్యార్థులు వాటి వైపు మళ్లుతున్నారు. ముఖ్యంగా ఆన్ లైన్ గేమ్లు, బెట్టింగ్ లు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. సులువుగా డబ్బులు సంపాదించాలన్న ఆత్యాశతో అప్పులు చేసి మరి ఆటలాడుతున్నారు. తొలుత ఆడడం మొదలు పెట్టిన వారికి డబ్బు రావడంతో కిక్ వస్తోంది. ఆ పై బానిసలుగా మార్చి గేమ్స్ తో సులభంగా నగదు సంపాదించాలని ప్రారంభించి చూస్తుండగానే అప్పులు కుప్పలుగా పేరుకుపోతున్నాయి. దీంతో వాటిని తీర్చే దారి తేలియక మానసికంగా కుంగిపోయి కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మరి కొందరు ఊరు విడిచి పోరి పోతున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో చాలా మంది ఆన్ లైన్ గేమ్ కు బానిస లుగా మారినట్లు తెలుస్తోంది. నిమిషం ఖాళీ దొరికినా పక్కకు వెళ్లి ఆడుతున్నారు. ఆన్ లైన్ గేమ్స్ , బెట్టింగ్ యాప్ లతో యువత బంగారు భవిష్యత్ నాశనమవుతుండగా పలువురు అప్పుల పాలయ్యారు. అయితే నగదు పోగొట్టుకన్నా, అప్పులు పెరిగినా మళ్లీ గేమ్స్ ద్వారానే పోయిన సొమ్ము రాబట్టుకోవాలనే ఉద్దేశంతో వదలడం లేదని తెలుస్తోంది. పోలీసులు దృష్టి సారిస్తేనే కట్టడికి ఆవకాశం ఉందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. పల్లె,, పట్నం తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో యువత పొద్దస్తమానం చేతిలో సెల్ ఫోన్ పట్టుకుని అన్ లైన్ ఆటల్లో మునిగి తేలుతుంది. కొందరు విద్యార్థులు కూడా అన్ లైన్ గేమ్ లకు అలవాటు పడి చదువులను నాశనం చేసుకుంటున్నారు. అన్ లైన్ ఆటలతో సులువుగా.

# స్పందించారు.. కానీ...
# ప్రమాద హెచ్చరికలు మరిచారు




జాతర మార్గంలో... ప్రమాదకరంగా మలుపులు



**'సూర్య' కథనానికి స్పందన**

**అధికారులు మలుపుల వద్ద మరమ్మతులు**

**ప్రజలు, వాహనదారులు హర్షం**

**మలుపుల పక్కన లోతైన కాలువలు అలానే వదిలేశారు**

**ప్రమాద హెచ్చరిక సూచికలు పెడితే**

**బాగుండేదని వాహనదారుల విన్నపం**

రేగొండ,మార్చి 09,మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కొడవటంచ జాతర వెళ్లే ప్రధాన మార్గాల్లో ఒకటైన భాగీర్తిపేట క్రాస్ రోడ్డు నుండి గుడెపల్లి మీదుగా వెళ్లే జాతర మార్గంలో ప్రమాదకరంగా మలుపులు ఉన్నాయి. దీనిపై ఈ నెల 06వ తేదీన 'సూర్య' ప్రధాన సంచికలో 'జాతర మార్గంలో.. ప్రమాదకరంగా మలుపులు' పేరిట ప్రచురితమైన కథనంపై సంబంధిత అధికారులు స్పందించారు. శనివారం అధికారులు సిబ్బందితో మూల మలుపుల వద్ద మరమ్మతులు చేయించారు. దీనిపై ప్రజలు, వాహనదారులు అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. మలుపుల వద్ద మట్టి మొరంతో తాత్కాలిక ఉపశమనం కలిగించే విధంగా అధికారులు స్పందించి పనులు చేయించారు. కానీ.. మూలల పక్కనే లోతైన గుంతలు,కాలువలు కూడా ఉన్నాయని వాటిని అలాగే వదిలేశారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. వాటికి అనుగుణంగా ప్రమాద హెచ్చరిక సూచికలు పెడితే బాగుండేదని వాహనదారులు అధికారులకు




విన్నవించుకున్నారు.ఇదే మలుపుల్లో భాగంగా గుడెపల్లి గ్రామం దాటగానే ఒక మూల మలుపు వద్ద ప్రమాదం పొంచి ఉంది. ఈ ప్రాంతంలో రోడ్డుని ఆనుకునే లోతైన గుంతతో కూడిన కాలువ ఉంది.రాత్రివేళల్లో ఈ ప్రాంతంలో ఆదమరిచి వాహనం నడిపితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాహనదారులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని లోతైన గుంతలు,కాలువలు ఉన్న ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక సూచికలు పెడితే ఎలాంటి ప్రమాదం వాటిళ్లకుండా ఉంటుందని ప్రజలు,జాతరకు వెళ్ళే భక్తులు,వాహనదారులు అధికారులను కోరుకుంటున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



గణపురం రూరల్ మార్చి 09 మేజర్ న్యూస్ సూర్య: నూతన వధూవరులను శనివారం బిఆర్ ఎస్ నాయకులు ఆశీర్వదించారు. ములుగు డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్లో జ గణపురం మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ కుమారుని వివాహ వేడుకకు హాజరై నూతన వధువరులైన రాజేశ్వర్ గౌడ్ రచనలను పరకాల లలిత కన్వెన్షన్ హాల్ జరిగిన పరకాల సన్నీ గౌడ్ సోదరి వివాహ వేడుకకు హాజరై నూతన వధువరులైన శ్రీనిక -అఖిల్ లను౽ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, నాయకులుఐలోని రాంచంద్రారెడ్డి,మంద అశోక్ రెడ్డి, గాజర్ల చింటూ గౌడ్, మార్క సాయి గౌడ్,అభి గౌడ్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఏఎన్ఎం కుటుంబానికి సహ ఉద్యోగుల చేయూత

**23 సంవత్సరాల నిస్వార్థ సేవకు ప్రశంసలు**

**కుటుంబానికి అండగా ఉంటామని హామీ**



గోవిందరావుపేట, మార్చి 9 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 23 సంవత్సరాల పాటు ప్రాజెక్ట్ నగర్ సబ్ సెంటర్లో కాంట్రాక్టు పద్ధతిన ఏఎన్ఎం గా పనిచేస్తు సురేఖ ఈ నెల 27న గుండెపోటుతో మృతి చెందింది. కాగా మారుమూల గ్రామంలో 23 సంవత్సరాలు పాటు నిస్వార్థంగా సేవ చేసిన సురేఖ పనితీరును సహచర ఉద్యోగులు కొనియాడుతూ ఆమె కుటుంబానికి అండగా ఉండాలని సంకల్పంతో సుమారు 95000 ఆర్థిక సాయం ఆదివారం సురేఖ కుటుంబానికి అందించడం జరిగింది. పసర వైద్యాధికారి డాక్టర్ మధు, వారి ఆరోగ్య సిబ్బంది అందరూ కలిసి 40 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించగా వైద్య ఆరోగ్యశాఖలోని ఐఎన్ టియుసి 3194 యూనియన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఫయాజ్ మోహిద్దీన్, ములుగు జిల్లా అధ్యక్షులు వంగవీటి వెంకటేశ్వర్లు, కోశాధికారి చింతమల్ల వినోద్ కుమార్, కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మరో 55 వేల రూపాయలను కలిపి మొత్తంగా 95 వేల రూపాయలను సురేఖ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, యూనియన్ నాయకులు డిపిఎంఓ బెల్లంకొండ సుధాకర్ రెడ్డి, కత్తి మొగిలి, భూపాల్ రెడ్డి, సురేష్ బాబు, కుమారస్వామి, మురారి, ఆరోగ్య కార్యకర్తలు సరోజన, సుజాత, వెంకటమ్మ, జంపయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఇన్‌స్పైర్‌లో తాటికొండ ఉన్నత పాఠశాలకు అవార్డుల పంట

స్టేషన్ ఘనపూర్, మార్చి09,మేజర్ న్యూస్(సూర్య): ప్రతీ ఏటా భారత ప్రభుత్వం సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా అందించే ఇన్‌స్పైర్ అవారర్డుల్లో 2024-25 సంవత్సరానికి గాను జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు బూరుగు రాజు, నారబోయిన శ్రీమాన్, పూల జశ్వంత్ కుమార్ లు ఎంపికయ్యారు. ఇన్స్పైర్ అవార్డుల కు ఎంపికయిన విద్యార్థులతో పాటు గైడ్ టీచర్లు మురళీ, అనసూయ,శ్రీనివాస్,రవీందర్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లింగమూర్తి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ బేతి మంజుల రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టియు స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షుడు ఫిజికల్ డైరెక్టర్ గిరెడ్డి ప్రమోద్ రెడ్డి,ఉపాధ్యాయులు రంజిత్ కుమార్, రుద్ర ,రుద్రమదేవి, శ్రీనివాస్,సలావుద్దీన్,వీరబ్రహ్మం,కృపమ్మ, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## చెస్ క్రీడలో ప్రథమ బహుమతి గెలుచుకున్న శంకర్



స్టేషన్ ఘనపూర్, మార్చి09, మేజర్ న్యూస్(సూర్య): ట్రస్మా ఆధ్వర్యంలో మడికొండ పరిధిలోని సోమిడిలోని రామన్ హైస్కూలులో మూడు రోజుల పాటు నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా కరస్పాండెంట్స్ గేమ్స్ అండ్ స్పోర్టట్స్ మీట్లో జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధి శివునిపల్లి గ్రామంలోని లయోలా హై స్కూల్ డైరెక్టర్ మండల.శంకర్ చెస్ క్రీడలో ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయ సిబ్బంది శంకర్ కు అభినందనలు తెలియజేశారు.

# మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి

### అన్ని రంగాల్లోనూ వారికి అవకాశం కల్పిస్తాం

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### చెల్పూర్ లో మీసేవ కేంద్రం ప్రారంభం

### కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

గణపురం రూరల్ మార్చి 09 మేజర్ న్యూస్ సూర్య: మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్ని రంగాల్లోనూ వారికి అవకాశం కల్పిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో మీసేవ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 64 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు రూ.64,7,424 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీ సమన్యాయం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ పిఎసిఎస్ చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ కావటి రజిత రవిందర్ తదితరులు పాల్గొన్నారు.








# వివాహం ఓ పవిత్ర బంధం

### వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



తొర్రూర్ మార్చి 9 మేజర్ న్యూస్ (సూర్య) : సూర్యాపేట జిల్లా డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ కూతురి వివాహం తొర్రూర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ యాదవ్ తో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్లో జరగగా వివాహ వేడుకలకు ఆదివారం పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెళ్లి అనేది ఓ పవిత్ర బంధం అని, ఈ బంధాన్ని నవ దంపతులు కలిసిమెలిసి ఉంటూ నిండ నూరేళ్లు, సకల సౌభాగ్యాలతో, ఆయురారోగ్యాలతో, విలసిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు, సీనియర్ నాయకులు, వివిధ మండల పట్టణ అధ్యక్షులు, యువజన నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# బాలికల విద్యాభివృద్ధికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

### గిరిజన బాలికల వసతి గృహానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



నర్సంపేట, మార్చి 09, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహా ప్రాంగణంలో నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి అభివృద్ధి పనులను ప్రారంభించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి. ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గిరిజన బాలికల వసతి కోసం కోటి యాభై ఏడు లక్షల రూపాయలతో విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చదువుకోవడానికి అన్ని సౌకర్యాలతో కూడిన అదునాతన భవనం నిర్మించబోతున్నామని, విద్యార్థినుల చదువు కోసం అన్ని రకాల సహాయ సహకారాలు అందించి వారి విద్యాభివృద్ధికి తొడ్పడతానన్నారు. బాలికలు మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని అన్నారు. పాఠశాల వంటశాల, భోజనశాల,పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. కోతుల బెడద లేకుండా ఉండటానికి హాస్టల్లో ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ ప్రారంభోత్సవం చేసిన మంత్రి సీతక్క

## మాదకద్రవ్యాలు, మహిళలపై అఘాయిత్యాలు, నేరాలపై కఠినంగా వ్యవహరించండి

ములుగు, సూర్యప్రతినిధి మార్చి 9 (మేజర్ న్యూస్) : ములుగు జిల్లా కేంద్రంలో పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క జిల్లా ఎస్పీ డా. శబరీష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ కలిసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పోలీస్ అధికారులతో సమావేశాలు నిర్వహించేందుకుగాను కాన్ఫరెన్స్ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లాలో నేషనల్ హైవే ఉన్నందున రోడ్డు ప్రమాదాలు తగ్గేందుకు కృషి చేయాలని, యువత మత్తు





మాదకద్రవ్యాల బారిన పడకుండా గంజాయి సరఫరా జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, మహిళలపై జరిగే నేరాలలో నేరస్థులతో కఠినంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లాలో రోడ్డు భద్రత, మత్తు మాదక ద్రవ్యాల పై ప్రజలలో అవగాహన కలిగించేలా జిల్లా పోలీస్ యంత్రాంగం చేస్తున్న కృషిని అభినందించారు. అలాగే ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి మాట్లాడుతూ ములుగు జిల్లాలో మహిళలపై జరిగే నేరాలను నివారించడంలో ములుగు జిల్లా పోలీస్ ముందుందని అన్నారు. అలాగే రోడ్డు భద్రత పై ప్రజలలో అవగాహన కలిగించే విధంగా వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు. మత్తు మాదక ద్రవ్యాల పై ప్రజలలో అవగాహన కలిగించే విధంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు. జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసు నినాదాన్ని అనుసరిస్తూనే నేరస్తులతో మాత్రం కఠినంగా వ్యవహరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, అడిషనల్ ఎస్పీ సదానందం, ములుగు డి.ఎస్.పి రవీందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ములుగు జిల్లా సిఐ లు, ఆర్ఐ లు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.






# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### 40 ఏళ్ల తరువాత కలుసుకున్న విద్యార్థులు

గీసుగొండ మార్చి 09 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఎలుకుర్తి హవేలీ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1984–85 పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సంధర్భంగా 40 ఏళ్ల క్రితం వారు చదువుకున్న రోజల నాటి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఆనందంగా గడిపారు.తమ గురువులను సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు.పాఠశాలకు 20 విలువ చేసే ప్రింటర్ అందచేశారు.ఈ కార్యక్రమములో అప్పటి ఉపాధ్యాయులు పల్లం సత్యనారాయణ ,దోమకుంట్ల బద్రయ్య, కొౖత్ర వీరా రెడ్డి, కందాల శ్రీనివాస్



చారి,స్థానిక ఇంచార్జీ హెచ్ ఎం బుద్దె సతీష్ చంద్ర,చల్లా వేణు గోపాల్ రెడ్డి, గాధం రామ స్వామి, బోడకుంట్ల కుమారస్వామి, వోగ్గే నరసింహా స్వామి,పబ్బ రమేష్, బిటవరం శ్రీనాథ్,రాయపురి సాంబయ్య,బొమ్మి నేని రాజా రామి రెడ్డి,గంగుల అశోక్,యాకయ్యా, చంద్ర శేఖర్, లక్క కుమారస్వామి,బొమ్మీ నేని అరుణ,మేఘ మాల,మాజీ సర్పంచ్ పంద్రు జయపాల్ రెడ్డి, సద్ది తిరుపతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



గీసుగొండ మార్చి 09 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని ఈనాడు రిపోర్టర్ కోల శోభారాణి–కృష్ణమూర్తి గౌడ్ గార్ల ప్రథమ పుత్రిక నిషిత శ్రీకాంత్ గౌడ్ వివాహ వేడుకలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### రూ.20.20 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### 30 మంది కళ్యాణలక్ష్మీ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ

రేగొండ,మార్చి 09,మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామాల అభివృద్దే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని పలు గ్రామాలల్లో ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రూ.20.20 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలోని రామన్నగూడెం తండాలో రామన్నగూడెం నుండి బుద్దారం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం తిరుమలగిరి నుండి జగ్గయ్యపేట వరకు బీటీ రోడ్డు, రేగొండ లో సైడ్ డ్రైనేజీ, దమ్మన్నపేటలో కొత్తగా నిర్మాణం చేసిన జీపీ బిల్డింగ్ ను ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కనిపర్తి, నాగుర్లపల్లి, రేపాక, పొనగండ్ల, గూడెపల్లి, భాగిర్దిపేట, కొత్తపల్లిగోరి లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రేపాకలో రేపాక నుండి జోగయ్యపల్లి వరకు బీటీ రోడ్డు, పోచంపల్లిలో పోచంపల్లి నుండి దుంపిల్లపల్లి వరకు బీటీ రోడ్డు, మడతపల్లిలో మడతపల్లి నుండి పొనగండ్ల వరకు బీటీ రోడ్డు, భాగిర్తిపేటలో భాగిర్తిపేట నుండి రేగొండ వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సుల్తాన్ పూర్ గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయానికి ప్రహారీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... అన్ని గ్రామాల అభివృద్దే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని తెలిపారు. ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయమని అన్నారు. ప్రతీ మహిళ ఆర్ధికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఉచిత ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు.



అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మంది కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు రూ.30,03,480 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి పథకం గొప్ప వరం అని ఎమ్మెల్యే అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడపిల్లలకు ఆర్థికంగా ఆదుకుంటున్నదని అన్నారు. నియోజకవర్గంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, పిఎసిఎస్ చైర్మన్ నడింపెల్లి విజ్జన్ రావు, కాంగ్రెస్ ఉమ్మడి మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, జిల్లా నాయకులు పున్నం రవి, మోడెం ఉమేష్ గౌడ్, పట్టెం శంకర్, నిమ్మల విజేందర్, రొంటల వెంకటస్వామి, అకుతోట తిరుపతి, కేశిరెడ్డి ప్రతాపరెడ్డి, ముద్దమల్ల రవి, గంగుల రమణారెడ్డి, బొజ్జం రవి, గొండె సురేష్, రాస ధర్మేందర్, కుసుంబ నరహరి, సూదనబోయిన ఓం ప్రకాష్, చిగురు మామిడి కుమారస్వామి, కోలేపాక సాంబయ్య, మేకల రవికుమార్, కాశెట్టి రాజయ్య, బండి సాయిలు, సిద్ధ కర్ణాకర్, ఐలి శ్రీధర్ గౌడ్, నడిపెల్లి శ్రీనివాసరావు,గుగులోతు వీరు నాయక్, బానోతు రవీందర్, బండి మల్లయ్య, లింగంపల్లి రామారావు, బోయిని వినోద్, మండల తిరుపతి,మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షాబీర్ అలీ, పెండేల ఉపేందర్,శ్రీపతి సంతోష్, మాటూరి తిరుపతి,తోట రాజేందర్,బొక్క కిరణ్,కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రమదాదేవి, యూత్ నాయకులు కోయిల క్రాంతి, పున్నం ప్రవీణ్, రాస ప్రశాంత్, తోట్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.





## పన్ను వసూళ్ల పురోగతిని పరిశీలించిన కమిషనర్

### ట్రేడ్ లైసెన్స్ వసూళ్లు, ప్లాస్టిక్ ఎన్ఫోర్స్ మెంట్ పెనాల్టీ తీరు తనిఖీ

హనుమకొండ, మార్చి 9 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ పరిధిలోని ఎస్ బి హెచ్ కాలనీ, 64 వ డివిజన్ పరిధి లోని టి ఎన్ జీ ఓస్ కాలనీలలో పన్ను వసూళ్ల తీరును ఆదివారం బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే క్షేత్ర స్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు.పన్ను వసూళ్ల తీరును పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని, పన్ను చెల్లించని కమర్షియల్ రెసిడెన్షియల్ నిర్మాణాలకు నోటీసులు అందజేయడం తో పాటు సుదీర్ఘంగా పన్నులు చెల్లించని భవనాలకు ఇప్పటికే రెడ్ నోటీసులు అందజేసినట్లు





తెలిపారు పన్నులు చెల్లించని పక్షంలో అట్టి ఆస్తులను సీజ్ చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సందర్భం గా పన్నులు చెల్లించిన యాజమాన్యాలకు కమిషనర్ రసీదు లను అందజేశారు.

**ట్రేడ్ లైసెన్స్ వసూళ్లు ప్లాస్టిక్ ఎన్ఫోర్స్ మెంట్ పెనాల్టీ తీరు తనిఖీ**

హన్మకొండ పరిధి 63 వ డివిజన్ విజిటేబుల్ మార్కెట్ ప్రాంతం లో ట్రేడ్ లైసెన్స వసూళ్ల తీరు తో పాటు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయించిన దుకాణాలకు విధించిన పెనాల్టీని కమిషనర్ క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిర్దేశించిన ట్రేడ్ లక్ష్యాలను వేగవంతం గా వసూళ్లు చేయాలని అన్నారు. ప్లాస్టిక్ ను నియంత్రించే క్రమం లో సింగిల్ యూజ్ ను అరికట్టాలని కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఆర్ ఓ యూసూఫోద్దీన్, ఎస్ ఐ లు రవీందర్ యాదవ్, వెంకన్న ,ఆర్ ఐ నవనీత్, వార్డు ఆఫీసర్ లు ,బిల్ కలెక్టర్ లు ,జవాన్ లు తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు పట్ల హర్షం

కాటారం, మార్చి 09 , మేజర్ సూర్య న్యూస్ : మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం సి సి ఆర్ ఎస్సీ కాంపోనెంట్ గ్రాంట్ ద్వారా నిధులను కేటాయించడం పట్ల మాజీ కో ఆప్షన్ నెంబర్ అరుణ్ ఖాన్ హర్షం వ్యక్తం చేశారు. అన్ని మండలాలకు నిధులను కేటాయించడంతో పాటు, మహాదేవపూర్ మండల కేంద్రం లో ఫైర్ స్టేషన్ మంజూరు చేయించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కాటారం మండలంలోని ఇబ్రహీం పల్లి గ్రామ అభివృద్ధి కోసం మురికి కాలువల నిర్మాణానికి ఐదు లక్షలు, సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబు కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కోఆప్షన్ సభ్యులు మోయిాజ్ అరుణ్ ఖాన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . మంత్రి నియోజక వర్గ అభివృద్ధి మంత్రి శ్రీధర్ బాబు తోనే సాధ్యమని తెలిపారు.

# అఖిలపక్ష పార్టీలు బీసీ బిల్లుకు సహకరించాలి

## జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జీ విజయగిరి



మల్హార్, మార్చి 09 మేజర్ న్యూస్ సూర్య : అఖిలపక్ష పార్టీలు బీసీ బిల్లుకు సహకరించి బిసి రిజర్వేషన్ల పెంపుకు సహకరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా జాతీయ బీసీ సంఘం ఇంచార్జీ విజయగిరి సమ్మయ్య నాయి కోరారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని కొయ్యూరు లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్తో పాటు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించారని అందుకు జాతీయ బిసి సంఘం తరపున స్వాగతిస్తున్నాట్లు తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అమలకు న్యాయ పరమైన చిక్కులు రాకుండా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి సహకరించాలని దేశ జనాభా గణలో బీసీ సమగ్ర కుల గణన చేసి ఉద్యోగాలతో పాటు చట్ట సభల్లో బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించాలని కోరారు. కేంద్రంలో మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి బీసీలకు ప్రమోషన్లో ఉద్యోగాల ఎంపికలో క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని ఒప్పించాలన్నారు. నిత్యం బిసి జపం చేసే అఖిలపక్ష పార్టీ నాయకులు కూడా బీసీ రిజర్వేషన్ పెంపుకు సహకరించాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# సముద్రాలలో బౌద్ధ బిక్షువుతో అంబేద్కర్ విగ్రహప్రతిష్టకు భూమిపూజ



స్టేషన్ ఘనపూర్, మార్చి09,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం సముద్రాల గ్రామంలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో బౌద్ధ భిక్షువుతో బుద్ధుని సాంప్రదాయంలో డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహప్రతిష్టకు ఆదివారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ బాధ్యులు మాట్లాడుతూ బుద్దిని మార్గం లో అంబేద్కర్ సత్యాన్ని తెలుసుకొని 1956 లో మహారాష్ట్రలోని నాగపూర్ లో 10 లక్షల మందితో బౌద్ధాన్ని స్వీకరించడం జరిగిందన్నారు.అటువంటి గొప్ప వ్యక్తి మార్గంలో కొనసాగాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇంతవరకు ఎవరు నిర్వహించని విధంగా బౌద్ధ బిక్షువును తమ గ్రామానికి పిలిపించి అంబేద్కర్ విగ్రహాప్రతిష్టకు భూమి పూజ చేయించడంజరిగిం దన్నారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. అదే విధంగా సమ సమాజ స్థాపనకు అందరు కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బుద్దిస్టులు పాల్గోన్నారు.

# భక్త జనంతో మల్లన్న దేవస్థానం

ఐనవోలు (మార్చి 9) సూర్య న్యూస్: ఐయినవోలు దేవస్థానం ఆదివారం భక్తులతో జన సందడిగా మారింది.1200 వందల సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానమునకు భక్తులు తమ మొక్కలను, బోనాలు





పట్నాలు, తలనీలాలు స్వామివారికి సమర్పించుకొని శివునికి అభిషేకం నిర్వహించారు . భక్తులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్ధుల సమావేశం

వరంగల్ ప్రతినిధి మార్చి9 మేజర్ న్యూస్ సూర్యవరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం అడ్ హక్ కమిటీ కన్వీనర్ గా ఈవీ శ్రీనివాస్ రావు ను నియామించుకున్నట్టు కళాశాల పూర్వ విద్యార్ధుల బృందం తెలిపారు. అదివారం వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ 70 ఏళ్ల పూర్వ విద్యార్థుల సంఘ సమావేశాన్ని కళాశాల ప్రాంగణంలో ప్రధాన కార్యదర్శి పడిశాల ఆనంద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్తిస్థాయి కమిటీని ఈ నెల 23వ తేదీన జరిగే జనరల్ బాడీ సమావేశంలో ఎన్నుకోనున్నట్లు తెలిపారు.ఈ సమయం లోపు పూర్వ విద్యార్థులందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలని, వివిధ పదవులకు ఆసక్తిగలవారు తమ పేర్లను అడ్ హక్ కమిటీ వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు.అడ్ హక్ కమిటీ కన్వీనర్గా ఈవీ శ్రీనివాస్ రావు ను,18 మంది సభ్యులను సంఘ గౌరవ అధ్యక్షుడు టీ.ఎన్. స్వామి సమక్షంలో,







కార్యవర్గ సభ్యుల ఆమోదంతో నియమించారు. అనంతరం శ్రీనివాస్ రావు ను భద్రకాళి అమ్మవారి కండువాతో సన్మానించారు.ఈ సందర్భంగా అడ్ హక్ కమిటీ కన్వీనర్ ఈ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ 70 ఏళ్ల చరిత్ర కలిగిన సాంకేతిక కళాశాలకు కన్వీనర్ గా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటును, 70 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించి అందరిని భాగస్వాములను చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్ధులు ఎల్లయ్య, మధుసుధన్ రావు,శంకర్, మేకల అక్షయ్ కుమార్, మురళీధర్, భిక్షపతి, మహేందర్,కుమార్, సతీష్ రెడ్డి,ఈ శ్రీనివాస్,వసంత్ కుమార్,అజయ్,రాజ్ కుమార్, విఘ్నేష్,వెంకన్న, శ్రీకాంత్,మనిష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

కాజీపేట మార్చి 09 మేజర్ న్యూస్ (సూర్య): హన్మకొండ జిల్లా లోని ఐశ్వర్య కన్వెన్షన్ హాల్ లో కాజీపేట మండలం లోని దక్షిణ మధ్య రైల్వే తెలుగు మాధ్యమ పాఠశాల కు చెందిన 1998-1999 బ్యాచ్ పదో తరగతి 25 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా సిల్వర్ జూబ్లి వేడుకలు నిర్వహించుకున్నారు.ఈ అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో తమకు విద్య బోధనలు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులంతా కలిసి జ్ఞాపికలు అందజేసి మరియు శాలువాలతో సత్కరించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు ఇప్పుడు ఒక్కొకరు ఉన్నత స్థాయిలో ఉండడం మాకు ఎంతో గర్వకారణంగా ఉంది అన్నారు. విద్య నేర్పిన ఉపాధ్యాలను మర్చిపోకుండా సిల్వర్ జూబ్లి వేడుకలకు ఆహ్వానించి ఎంతో మర్యాదగా మాకు తగిన గౌరవం ఇచ్చిన ప్రతి విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ మా పై నమ్మకం తో ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాతోటి విద్యార్దులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే పూర్వ విద్యార్థులంతా కుటుంబ సమేతంగా పిల్లలతో కలిసి, గత స్మృతులను, జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని, ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. 10వ తరగతి పూర్తి చేసి 25 సంవత్సరాలు గడవడంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని, విద్యార్థులంతా ఇలా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఇప్పటినుండి వీరి యొక్క స్నేహాబంధం మరింత బలపడతాయని వారు ఆశిస్తు



న్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు టి.కుటుంబ రావు, ఉపాధ్యాయులు వీరభద్రయ్య. మాధవరావు, హరగోపాల్, దుర్గప్రసాద్, శరత్బాబు, వాసు, వెంకట్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, శ్రీనివాస్, ప్రసాదరావు, ఆజయ్ మిశ్రా, తిరుపతి నాయుడు, శ్రీధర్, కేదారేశ్వరి, నిరంజన, మిరియమ్, శోభ బెంద్రే, కమలాకుమారి, ప్రేమలత, అరుణ, కమ్రున్నీసా బేగం. పూర్వ విద్యార్థులు మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం.. ఇందిరమ్మ పథకం

**ఇండ్లు లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు**

**సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క**

గోవిందరావుపేట, మార్చి 9 (మేజర్ న్యూస్ సూర్య): ఇండ్లు లేని నిరుపేదలందరికి ఇల్లు నిర్మించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని రాఘవపట్నం గ్రామంలో రూ.5 లక్షల అంచనా విలువతో చేపట్టనున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మాణానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. జిల్లాలో మొదటి సారిగా ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశామని అన్నారు. మోడల్ హౌస్ను పరిశీలించి తక్కువ ధరతో నాణ్యతతో ఇల్లు ఎలా కట్టాలో పేదలు పరిశీలించి వారి స్థలాలలో నిర్మించుకోవాలని సూచించారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాబోయే నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ళ యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తు లలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసి మొదటీ విడత ప్రభుత్వం మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్లో నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, తహశీలదార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.








## స్థలాల క్రమబద్ధీకరణ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలి

**ప్రతి దరఖాస్తు దారుకు కాల్ చేసి**


**ఎల్.ఆర్.ఎస్. కు దరఖాస్తు చేసుకోవాలని చెప్పాలి**

**మండల కార్యాలయ అధికారులు సమావేశం ఏర్పాటు చేసుకొని**

**సిబ్బందికి అవగాహన పరచాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

జనగామ అర్బన్, మార్చి 9 ,మేజర్ న్యూస్ సూర్య: స్థలాల క్రమబద్ధీకరణ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.ఆదివారం ఎల్.ఆర్.ఎస్. పై ఆర్డీఓ లు,జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్ లు, మున్సిపల్ అధికారులు, పంచాయతీ సెక్రెటరీ లు తో జిల్లా కలెక్టర్ గూగుల్ మీట్ నిర్వహించి ఎల్.ఆర్.ఎస్.పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గూగుల్ మీట్ ద్వారా ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మున్సిపల్ వార్డులలో గ్రామపంచాయతీలలో సమావేశాలు ఏర్పాటు చేసి ఎల్. ఆర్. ఎస్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎల్. ఆర్. ఎస్ 2020 లో 10వేలు చెల్లించిన వారితో పాటు, గతంలో లే అవుట్ చేసి 10 శాతం ప్లాట్లు విక్రయించుకొగా మిగతా 90 శాతం ప్లాట్లకు మార్చి 31 లోగా ఎల్ ఆర్. ఎస్ చేసుకుంటే ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీ వర్తిస్తుందని తెలియజేయాలని చెప్పారు.



మిగిలిన వారు కూడా దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని ,ప్రతి ఒక్క అధికారి భాధ్యత తీసుకోవాలన్నారు. అందుకు కావల్సిన సిబ్బందిని నియమించు కోవాలని పేర్కొన్నారు.రుసుము చెల్లించిన దరఖాస్తును మున్సిపల్ వార్డ్ సభ్యులు, పంచాయతీ సెక్రెటరీ లు పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటారని తెలిపారు. కలెక్టరేట్ లో మండల కార్యాలయాల్లో, జనగామ, స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ ల్లో ఎల్.ఆర్.ఎస్. సమాచారాన్ని ప్రచారం చేపట్టాలని, గ్రామపంచాయతీ లలో ఫ్లెక్సీ లు ముద్రించి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. వైడ్ పబ్లిసిటీ ఇవ్వాలన్నారు.ఎల్.ఆర్.ఎస్ పై ట్రాక్టర్ లకు మైక్ లు ఏర్పాటు చేసి ఆడియో రికార్డింగ్ చేయించి విస్తృత ప్రచారం చేయించాలన్నారు. మున్సిపాలిటీ లో బోర్డ్స్ ఏర్పాటు చేయించాలని, ఫ్లెక్సీ పెట్టాలని, ఎల్. ఆర్. ఎస్ పై సభలు సమావేశాలు పెట్టి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.గూగుల్ మీట్ లో ఆర్డీఓ లు వెంకన్న, గోపిరామ్, జిల్లా పంచాయతీ అధికారిణి స్వరూప, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా పట్టణ, గ్రామీణ ప్రణాళిక శాఖ అధికారి వీరస్వామి, ఎంపిడివోలు, తహసీల్దార్ లు, పంచాయతీ సెక్రెటరీ లు పాల్గొన్నారు.



## ఇది పల్లె పకృతి వనమేనా ?

గీసుగొండ మార్చి 09 మేజర్ న్యూస్ (సూర్య) కొమ్మాల గ్రామానికి లక్షల రూపాయల ఆదాయం ఉన్నా, పంచాయతి సెక్రటరీ అశ్రద్ధ వల్ల పల్లె ప్రకృతి వనం నిర్లక్ష్యానికి గురవుతుందని సిపిఎం నాయకులు తోగటి బ్రహ్మాచారి ఆరోపించారు.ప్రకృతి వనంలో చాలా చెట్లు ఎండిపోయి ఉన్నాయని,మూడు చెట్లు మాత్రమే ఉన్నాయని అన్నారు.ఇదే విషయమై పంచాయతీ సెక్రెటరీని అడుగగా పల్లె ప్రకృతి వనం బాగానే ఉందని,సమాధానం ఇస్తున్నట్లు తెలిపారు. అధికారులు పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి రక్షించాలని ఆయన కోరారు

# శభాష్.. కమలాపూర్ సూపరింటెండెంట్



కమలాపూర్ మార్చ్ 09 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం లో అధికారులుగా రావాలి అంటేనే భయం తో మండలంలో అడుగుపెడుతుంటారు. పోలీస్ శాఖ,రెవెన్యూ శాఖ నుండి అనేక మంది అధికారులు సస్పెండ్ అయిన సందర్భాలు అనేకం. కమలాపూర్ పోస్టింగ్ అంటేనే అధికారులకు ముళ్ళ పొద పై కూర్చున్నట్టు ఉంటుంది. ఎటు నుండి ఎటు ముంపు పొంచి ఉంటుందో అనే డైలమాలో ఉంటారు అధికారులు. కానీ ఇక్కడ మాత్రం అంతా రివర్స్ ఉంటుంది. అదేంటో కాదు ప్రభుత్వ ఆసుపత్రి. కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులుగా పని చేసిన ప్రతి ఒక్కరు ఇప్పుడు మంచి స్థాయిలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఈటల రాజేందర్ ప్రజలకు వైద్యాన్ని దగ్గర చేయాలనే ఉద్దేశంతో 2017 లో 30 పడకల భవనాన్ని నిర్మించారు. దాని కోసం అప్పటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రంజిత్ రాత్రింబవళ్లు కష్టపడ్డారు. ఆ తరువాత ఆయన ఉన్నత చదువుల (పీజీ) కోసం వెళ్లారు. డాక్టర్ రంజిత్ తరువాత వచ్చిన మెడికల్ ఆఫీసర్ గా డాక్టర్ సంయుక్త,హర్షిణి ప్రియ లు కరోనా సమయంలో చెమటోడ్చారు. కరోనా వచ్చిన వారికి ధైర్యం చెప్తూ సలహాలు సూచనలు చేస్తూ ఎంతో మందిని కాపాడారు. అందుకు గాను వారు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం కూడా అందుకున్నారు. దానితో పాటు నార్మల్ డెలివరీలు చేయడంలో కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి జిల్లాలో మొదటి స్థానంలో ఉండేది. 2022 సంవత్సరం లో ఉన్నత చదువుల (పీజీ) కోసం డాక్టర్ సంయుక్త, హర్షిణి ప్రియ వెళ్లగా అదే సంవత్సరంలో 30 పడకల ఆసుపత్రి గా అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. 30 పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రమేష్ బాబు కు సవాల్ గా మారింది. సరైన స్టాఫ్ లేకపోవడంతో వచ్చే రోగులకు వైద్యం అందించడం లో సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ బాబు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. డాక్టర్ రమేష్ బాబు కు ప్రమోషన్ వచ్చి హుజురాబాద్ ఆసుపత్రి కి వెళ్ళారు. దీంతో మండలంలో ప్రభుత్వ వైద్యం చతికిలపడిపోయింది. సామాన్యుడికి ప్రైవేట్ కి వెళ్లి వైద్యం తీసుకోలేక నరకయాతక అనుభవిస్తున్నారు. ప్రభుత్వ వైద్యం సామాన్యుడికి అందని ద్రాక్ష లా మారింది. సామాన్యుడు మెరుగైన వైద్యం కోసం వెళ్ళాలి అంటే ఎటు 25 కిలోమీటర్ల దూరం వెళ్ళాల్సిన దుస్థితి దాపురించింది. ఒకప్పుడు నార్మల్ డెలివరీ లకు జిల్లాలో పెట్టింది పేరుగా గడించిన కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి కి గర్భిణీ స్త్రీలు హుజురాబాద్ లేదా హనుమకొండ కు వెళ్ళాల్సి వచ్చిన తరుణం లో 2024 లో కమలాపూర్ 30 పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ గా డాక్టర్ నరేష్ బాధ్యతలు చేపట్టారు. అనేక సవాళ్లతో కూడుకున్న ప్రభుత్వ ఆసుపత్రి నీ పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే దృఢ సంకల్పంతో ఒక అడుగు ముందుకు వేశారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం కోసం నిరంతర కృషి**

**ప్రైవేట్ ఆసుపత్రి కి ధీటుగా వైద్యం**

**త్వరలోనే అందుబాటులోకి ఎక్సరే**

**పేదలకు మెరుగైన వైద్యం అందించడం కోసం**

**వైద్యులు, స్టాఫ్ తో వారం వారం సమీక్షలు**


వారానికోసారి వైద్యులు,నర్సింగ్ ఆఫీసర్ లు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్,శానిటేషన్ సిబ్బంది తో సమీక్ష చేస్తూ సూచనలు చేస్తూ వచ్చారు. డిసిహెచ్ఎస్ డాక్టర్ గౌతమ్ సహకారంతో పరకాల ఆసుపత్రి నుండి అరుగు వైద్యులను తీసుకువచ్చి మండల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి పై విశ్వాసం పెరిగేలా 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. ఓపీ పెరగడం కోసం తీవ్రంగా శ్రమించారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రధానంగా కావాల్సిన వాటి పై దృష్టి సారించారు. ల్యాబ్ లో ప్రతి రోజు రక్త పరీక్షలు జరిగేలా ల్యాబ్ టెక్నీషియన్ తో ఫార్మసీ లో మందుల కొరత లేకుండా ఫార్మాసిస్ట్ తో సమన్వయం చేస్తూ వచ్చిన రోగులు రక్త పరీక్షల కోసం,మందుల కోసం బయటకు వెళ్ళకుండా చేశారు. పాయిజన్ తీసుకుని వచ్చిన వారికి రాయల్ స్ట్యూబ్ ద్వారా పాయిజన్ అంతా బయటకు తీసి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం పంపిస్తున్నారు. అలాగే రోడ్డు ప్రమాదంలో దెబ్బలు తగిలి,తల పగిలి వచ్చిన వారు పట్టణానికి వెళ్ళకుండా ఇక్కడే కుట్లు వేసి సామాన్యుడికి ఖర్చు లేకుండా ఇంటికి వెళ్ళేలా డ్రెస్సింగ్ రూం ను అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో మండల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి లో అందుతున్న వైద్యం పై ఆశలు చిగురించాయి. పోయిన ఫివర్ సీజన్ లో ఫీవర్ తో వచ్చిన వారినీ అడ్మిట్ చేసుకుని వారి కోసం అప్పటి డిఎంహెచ్ఓ లలితాదేవి తో మాట్లాడి సీబీపీ మిషన్ ను అందుబాటులోకి తెచ్చి పేదలకు రక్త పరీక్షల కు పైసా ఖర్చు లేకుండా చేశారు. మూడు పూటల భోజన సదుపాయం కల్పించి పూర్తిగా కోలుకున్నాకే పంపించాలని వైద్యులకు సూచనలు చేస్తూ వచ్చారు. ఆ సమయంలో మెరుగైన వైద్యం అందించి మండల ప్రజలు పట్టణాలకు వెళ్ళకుండా కట్టడి చేశారు. నార్మల్ డెలివరీ లు సైతం చేస్తూ గర్భిణీ స్త్రీలకు నమ్మకం కలిగించారు. దీంతో ఆగకుండా మరొక అడుగు ముందుకు వేసి పలు మార్లు ప్రభుత్వ ఆసుపత్రికి కావాల్సిన పరికరాలు ఎక్సరే ఉన్నప్పటికీ ఉపయోగంలో లేదనే విషయం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య దృష్టికి తీసుకువెళ్లారు. పట్టు వదలని విక్రమార్కుడి లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ కాళ్ళ చెప్పులు అరిగేలా తిరిగారు. ఎట్టకేలకు సూపరింటెండెంట్ గా డాక్టర్ నరేష్ పడుతున్న శ్రమను గుర్తించిన కలెక్టర్ ప్రావీణ్య కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి నీ సందర్శించారు. ఆసుపత్రిని చూడగానే కలెక్టర్ ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఇంత పెద్ద భవనం ఇంత పరిశుభ్రంగా ఉండటం చూసి సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని పడుతున్న తపనకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తాను అని ఎం ఎం కావాలో ఒక జాబితా తయారు చేసి తీసుకురావాలని కోరారు. దీంతో సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ పడిన కష్టానికి ఫలితం దక్కినట్లు అయింది. తక్కువ సమయంలోనే ఆసుపత్రి చుట్టు కూలిపోయిన ప్రహరీ గోడకు,జనరేటర్ కోసం, ప్రసవాలు శస్త్ర చికిత్సలు చేయడం కోసం కావాల్సిన పరికరాలకు నిధులు కేటాయించి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఔదార్యాన్ని చాటుకున్నారు. జిల్లా కలెక్టర్ చేత నిధులు తెప్పించుకోవడం అంటే మామూలు విషయం కాదని అలాంటిది సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ కలెక్టర్ చేత శభాష్ అనిపించుకుని నిధులు తీసుకురావడంతో మండల ప్రజలు,మాజీ ప్రజాప్రతినిధులు అభినందిస్తున్నారు. జనవరి 26 వ తేదిన ప్రశంసా పత్రం కూడా



అందుకున్నారు ఆయన. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రి కి నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన వాడిగా పేద ప్రజలకు ఉచితంగా ఉన్న దాంట్లో మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో ఎన్ని సవాళ్లు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధపడే సూపరింటెండెంట్ గా బాధ్యతలు తీసుకున్నాను. నా ముందున్న రెండు సవాళ్లు ఒకటి మెరుగైన వైద్యం పేద ప్రజలకు అందించడం. రెండవది ప్రసవాలు, శస్త్ర చికిత్సలు తిరిగి మండల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం. గతంలో ఓపి 50 కూడా దాటకపోయేది అలాంటిది ఇప్పుడు 24 గంటలు వైద్యులను అందుబాటులోకి తీసుకువచ్చి 100 నుండి 200 లోపు వరకు ఓపి వస్తున్నారని దాదాపు 10 వరకు ఐపి పేషంట్ లు ఉంటున్నారు. ఏమి లేని పరిస్థితి నుండి హాస్పటల్ నిత్యం ప్రజలతో కళకళలాడేలా వైద్య సేవలు అందిస్తున్నాం. హాస్పటల్ లో ఉన్న అనేక సమస్యలను డిసిహెచ్ఎస్ గౌతమ్ సహకారంతో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య దృష్టికి వెళ్ళడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ హాస్పటల్ అభివృద్ధికి కోసం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నారు. గర్భిణీ స్త్రీలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడకుండా గైనకాలజిస్ట్ ను ఏర్పాటు చేసి ప్రసవాలు,శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుంది. మరింత మంది గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేలా ఏఎన్ఎం, ఆశాలతో మీటింగ్ ఏర్పాటు చేసి సలహాలు సూచనలు చేస్తున్నాం. ఇప్పటి వరకు రాజకీయ నాయకులు,పాత్రికేయ మిత్రులు ఆసుపత్రి బాగుకోసం తమ వంతు కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నా. స్థానికుల ప్రోత్సాహంతో ఆసుపత్రి నీ మరింత అభివృద్ధి చేసుకుందాం.

– డాక్టర్ నరేష్ మెడికల్ సూపరింటెండెంట్



# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గణపురం రూరల్ మార్చి 09 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కొండాపూర్ ఉన్నత పాఠశాలలో 2013- 14 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తాము చదువుకున్న రోజుల్లో ని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమ కుటుంబ నేపథ్యాలను ఒకరికొకరు పరిచయం చేసుకొన్నారు. కార్యక్రమం అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు మార్త, వెంకటరమ ణయ్య వెంకటస్వామి, సులోచన, సునీత,ఉమా రాణి సురేందర్ లను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోపూర్వ విద్యార్థులువేముల కార్తీక్ తోట రాకేష్ మడికొండ రజినీకాంత్ పిడిశెట్టి శ్రీకాంత్ గుండ్ల కార్తీక్ ఎలుకపెల్లి ప్రవీణ్ మంద కళ్యాణ్ నోముల ప్రశాంత్ ఉప్పునుతుల పవన్ భయ్యా శ్రావణ్ మామిడి నాగరాజుతోట అపర్ణ భానోత్ పావని గజ్జి సంధ్య ప్రవళిక సారిక మౌనిక తదితరులు పాల్గొన్నారు.



11,సంవత్సరాలు... నిండిన సందర్భంగా కలుసుకోవడం జరిగింది

## వంచనగిరిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గీసుగొండ మార్చి 09 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని వంచనగిరి జెడ్.పి.పి.ఎస్.ఎస్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు వెంకటయ్య,ఉపాధ్యాయులు రమేష్,సువర్ణ,మేరీ,విద్యార్థులు కొమ్ముల వినయ్,కొమ్ముల రాజు,శివ,శ్రీకాంత్,భరత్,రాము, మౌనిక,గీత,స్వాతి,మాధురి,సింధుప్రియ, అనుష,ప్రత్యూష,అనిత తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా హక్కుల సాధన కోసమే ప్రపంచ మహిళా దినోత్సవం

**మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట**

**మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క**

ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 9 (మేజర్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి పలు రకాల పథకాలు ప్రవేశపెడుతుందని, ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు కలెక్టర్ సంపత్ రావు లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభోత్సవం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించు కొని జిల్లా కేంద్రంలో ఈ నెల 5, 6 తేదీలలో జిల్లాలోని మహిళా ఉద్యోగులకు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో 16 రకాల క్రీడా పోటీలను



నిర్వహించగా విజేతలకు మంత్రి సీతక్క బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచంలో మహిళ లేనిదే లోకం లేదని, మహిళలతోనే ప్రపంచం ఉందని ఆమె అన్నారు. రాష్ట్రంలోని మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇవ్వడానికి సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చోరోవ చూస్తున్నారని, మహిళల హక్కుల సాధన కోసం నిర్ణయాలు తీసుకుంటున్నారని వివరించారు. కష్టాలలో ఉన్న మహిళ కుటుంబాలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి పలు నిర్ణయాలు తీసుకున్నారని, మహిళలను అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణంతో పాటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఇందిరమ్మ మహిళ క్యాంటీన్ ఏర్పాటు చేయడంతో పాటు పెట్రోల్ పంపు, రైస్ మిల్లులు, సోలార్ పవర్ తయారీ, ఆర్టీసీ బస్సులతో పాటు పలు రంగాల్లో అభివృద్ధి చెందడానికి ఆర్థిక సాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో పురుషులతో సమానంగా మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ఇప్పటికే 37% మహిళలకు ఉద్యోగ



అవకాశాలు కల్పించడం జరిగిందని, మగ బిడ్డతో సమానంగా ఆడబిడ్డకు హక్కులు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళా సంఘాలకు ఎక్కడలేని విధంగా 21వేల 635 కోట్ల రూపాయలతో మహిళా సంఘాల గ్రూపులకు నిధులు కేటాయించి పలు పథకాలలో భాగస్వామ్యం చేశామని, డ్వాక్రా గ్రూప్ మహిళలు ప్రతి నెల 5 లక్షల రూపాయల ఆదాయం పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల పాత్ర చాలా ముఖ్యమైనదని, మహిళలకు పెద్దపీట వేస్తుందని, మహిళలు విద్య, ఉపాధి రంగాల్లోముందు ఉన్నారని, సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలనీ, మహిళల సమాన హక్కులను కల్పించడం జరిగింది అన్నారు. సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని, విద్య, ఉపాధి వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు



ముందుంటారని, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఒక మహిళ విజయవంతురాలు అయితే కుటుంబంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని, మహిళల మేధాశక్తి చాలా గొప్పదన్నారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాలలో పురోగమించేలా



చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు. ఐటిడిఏ పిఓ. చిత్ర మిశ్రా మాట్లాడుతూ జిల్లా మంత్రి తొ పాటు మేమందరం మహిళలు శక్తివంతంగా ఆత్మస్టైర్యము తో ముందుకు వెళ్తున్నమని, అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో పాటు సమాన పనిచేసి జిల్లా ను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లడానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా మంత్రి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, డిడబ్ల్యూఓ శిరీష, జిల్లా లోని వివిధ శాఖల మహిళ ఉద్యోగులు, టిజిఓ, టిఎన్ జిఓ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# కిషన్రావుపెల్లి అటవీ ప్రాంతం మీదుగా వెంటనే రోడ్డు వేయాలి

**మండల అభివృద్ధి పై చిత్తశుద్ధి ఉంటే నిధులు మంజూరు చేయాలి**

**రోడ్డు నిర్మాణం కై ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తాం**

**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బండ శ్రీకాంత్**

మల్హర్, మార్చి 09 మేజర్ న్యూస్ సూర్య : మల్హర్రావు మండల అభివృద్ధిపై మంత్రికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా కిషన్రావుపెల్లి మీదుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి వెంటనే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న అటవీ మార్గంలో ఫారెస్టు అనుమతులు వచ్చాయి అని గొప్పలు చెప్పుకుంటున్న నాయకులు రోడ్డు నిర్మాణం లోకి తిసుకురావడంలో జాప్యం వెనుక ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. కిషన్రావుపెల్లి అటవీ మార్గం ద్వారా రోడ్డు ఏర్పాటు జరిగితే మారుమూల మల్హర్రావు మండలం ఎక్కడ అభివృద్ధి జరుగుతుందోననే కుట్రలు పన్నుతు ఈ మండల ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని ఆరోపించారు. కూతవేటు దూరంలో ఉన్న జిల్లా కేంద్రానికి కిషన్రావుపెల్లి అటవీ నుంచి రోడ్డు నిర్మాణం ఏర్పాటు జరిగితే తాడిచెర్ల, పెద్దతూండ్ల, మల్లారం, చిన్నతూండ్ల, గాదంపల్లి, అడ్వాలపల్లి గ్రామాల ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుందని అదేవిధంగా దూరభారం తగ్గి అత్యవసర ఆపద



సమయంలో చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలో ఉన్న ఆసుపత్రికి వెళ్లి ఎంతో మంది ప్రాణాలను కాపాడేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ రోడ్డు నిర్మాణం ద్వారా విద్య, వైద్యం, ఉపాధితో పాటు మెరుగైన రవాణా సౌకర్యం దక్కనుందని అన్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి తక్షణమే మంత్రి శ్రీధర్ బాబు చొరవ తీసుకుని నిధులు మంజూరు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు చేస్తామని తెలిపారు

**సుదీర్ఘ కాలం పనులు చెల్లించని**

# రెండు దుకాణాల సీజ్

**రెడ్ నోటీసులు అందజేసిన స్పందించని**

**సదరు శాప్ యాజమాన్యాలు**



వరంగల్ టౌన్, మార్చి 9 ,మేజర్ న్యూస్ సూర్య: సుదీర్ఘకాలం పనులు చెల్లించకుండా వ్యాపారం నిర్వహిస్తున్న రెండు దుకాణాలను సీజ్ చేసినట్లు కాశీబుగ్గ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి తెలిపారు. ఈ సందర్భం గా డి సి మాట్లాడుతూ వరంగల్ గోపాల స్వామి గుడి సమీపం లో ఉన్న దుకాణం, పాపయ్య పేట చమాన్ ప్రాంతం లో ఉన్న మరో దుకాణదారు లు చాలా కాలం నుండి పన్నులు చెల్లించాలని కోరడం జరిగిందని చెల్లించని తరుణం లో నోటీసు లు కుడా అందించినట్టు తెలిపారు. వారి నుండి స్పందన లేకపోవడం తో రెడ్ నోటీసు కూడా ఇచ్చామని అయిన పన్నులు చెల్లించక పోవడం తో కమిషనర్ ఆదేశాల మేరకు సీజ్ చేసినట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు. కార్యక్రమం లో ఆర్ ఓ షేహజాది బేగం, ఆర్ ఐ విజయ్ కుమార్, వార్డు ఆఫీసర్లు ,బిల్ కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం

### -ఎస్సై పవన్ కుమార్, ఎంవిఐ గంట రవిందర్



పాలకుర్తి మార్చ్ 09 మేజర్ న్యూస్ (సూర్య)వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడతాయని స్థానిక ఎస్సై దూలం పవన్ కుమార్ తెలిపారు. మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేశారు. సంస్థ ప్రతినిధులతో పాటు మహిళా కమీషన్ సభ్యురాలు చిట్యాల శ్వేతతో కలిసి ఎస్సై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వేసవి తాపం నుంచి ఉపశమనానికి చల్లటి నీళ్లు అందించేందుకు మహాత్మా హెల్పింగ్ హాండ్స్ చొరవ చూపడం ప్రశంసనీయమన్నారు. రాజీవ్ చౌరస్తాలో బస్సులు నిలపడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని గ్రహించి పోలీస్ శాఖ, ఆర్టీసీ సంస్థల సమన్వయంతో బస్టాండ్ లో బస్సులు నిలిపేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రయాణికుల రద్దీని గుర్తెరిగి దాహార్తి తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆహ్వానించదగిందన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించడం అవసరమని తెలిపారు. మహాత్మ హెల్పింగ్ హాండ్స్ సేవా కార్యక్రమాల పరంపర నిర్విరామంగా కొనసాగడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మహిళా కమీషన్ సభ్యులు చిట్యాల శ్వేత, ఎంఈఓ పోతుగంటి నర్సయ్య, రెండో ఎస్సై మేకల లింగా రెడ్డి, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు ఎడవెల్లి సోము, ఎలుమకంటి సందీప్, వనం నరేష్, శీల లింగయ్య, కూనబోయిన కుమారస్వామి, కానిస్టేబుల్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా పబ్బ సంతోష్, ప్రధాన కార్యదర్శిగా చిదురాల మహేందర్ మరియు కోశాధికారిగా మదంశెట్టి భాస్కర్ ను ఎన్నుకున్నట్లు జనగామ జిల్లా ఎన్నికల నిర్వహణ అధికారి,జనగామ జిల్లాప్రధాన కార్యదర్శి యమసాని కృష్ణ తెలుపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ మండల మెడికల్ అసోసియేషన్ కు నా పూర్తి సహాయాసహకారాలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అసోసియేషన్ సభ్యులు బిట్ల రాం ప్రభాకర్, సుతారి శ్రీనివాస్, రాపోలు వెంకటేశ్వర్లు, బజ్జూరి శ్యాంప్రసాద్, ఆరూరి ఈశ్వర్, ఆరూరి నరేష్, పెద్దపల్లి సుధాకర్, బిర్రు సోమేశ్వర్, విష్ణుమూర్తి, నాగన్న,శివ తదితరులు పాల్గొన్నారు.

## పెనుగొండలో రక్తదాన శిబిరం



కేసముద్రం,మార్చి 9, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం, పెనుగొండ గ్రామంలో మాధవపెద్ది ఉపేందర్ రెడ్డి , పెనుగొండ యువజన సంఘం సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ శాఖ ఆదివారం రక్త దాన శిబిరం నిర్వహించింది. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ రక్తదాన శిబిరం లో సేకరించిన 53 యూనిట్ ల రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రి లోని బ్లడ్ బ్యాంక్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మాధవపెద్ది వెంకట్ రెడ్డి, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు గొర్రె వెంకన్న, మాధవ పెద్ది ఉపేందర్ రెడ్డి, డాక్టర్ హితేష కుమార్,బ్లడ్ బ్యాంకు సిబ్బంది వెంకన్న , పెనుగొండ గ్రామ ప్రముఖులు, యువకులు పాల్గొన్నారు. కాగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన పెనుగొండ గ్రామ ప్రజలకు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ అభినందనలు తెలిపారు.

# స్వేచ్ఛ సమానత్వం దోపిడి విముక్తికై మహిళలు ఉద్యమించాలి



**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న**

పాలకుర్తి మార్చ్ 09 మేజర్ న్యూస్ (సూర్య)ప్రపంచవ్యాప్తంగా మహిళలు తమ హక్కుల కోసం పోరాడిన మహిళలు తమభారాన్ని తగ్గించుకున్నా రని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మహిళల హక్కుల కోసం పోరాటాలు నిర్వహించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలో మహిళా కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ యుగాలు, తరాలు మారిన ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో మహిళలు వివక్షతకు గురవుతున్నారని తెలిపారు. మహిళల వీరనారి మణులైన మల్లు స్వరాజ్యం, చిట్యాల ఐలమ్మల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు గుర్తు చేశారు. దేశంలో మహిళలు, పిల్లలపై హింస ఆందోళన కలిగించే స్థాయికి వెళ్ళింది అన్నారు. సగటున ప్రతి 15 నిమిషాలకు ఒక అత్యాచారం మహిళలపై జరుగుతుందన్నారు. కమ్యూనిస్టుల చైతన్యంతో ఆనాడు పోరాటాలు నిర్వహించి మహిళలకు ఓటు హక్కు, కార్మిక చట్టాల సాధన లాంటి అనేక హక్కులు నాడు సాధించుకున్నారని వివరించారు. ఆధునిక కాలంలో మహిళలు మళ్లీ బానిసత్వంలోకి నెట్టు వేయబడుతున్నారని తెలిపారు. వరకట్న వేధింపులు, అత్యాచారాలు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడం వల్ల నేటి ఆధునిక విధానాలను తెలియజేస్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో మహిళలు తమ హక్కుల కోసం దోపిడి రహిత సమాజం కోసం ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, పుష్ప, ఉపేంద్ర, ఎల్లమ్మ, లక్ష్మి, సుశీల, లక్ష్మి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసిన నాయకుడు ఎర్రబెల్లి పైన కాంగ్రెస్ నాయకుల విమర్శలు అర్ధరహితం



### దయాకర్ రావు కు ప్రజల కష్టాలు తెలుసు కాబట్టి ప్రజల్లో ఉన్నాడు

### 14 నెలలుగా నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యం

### జనగామ, మహబూబాబాద్ జిల్లాల మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్లు పూస్కూరి శ్రీనివాస్ రావు, మంగళంపల్లి శ్రీనివాస్

పాలకుర్తి మార్చ్ 09 మేజర్ న్యూస్ (సూర్య) బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధమా, దయాకర్ రావు తెచ్చిన పథకాలను పూర్తిచేసే సత్తా లేదు కానీ మీరు మా నాయకున్ని విమర్శించే స్థాయి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని జనగామ, మహబూబాబాద్ జిల్లాల మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్లు పూస్కూరి శ్రీనివాస్ రావు, మంగళంపల్లి శ్రీనివాస్ అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో పాలకుర్తి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు నిన్న క్యాంపు కార్యాలయంలో, పత్రిక సమావేశంలో, పాలకుర్తి ప్రదాత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను, విమర్శిచడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమని,ఎన్నికల్లో గెలిచినా మీరు అభిరుదిపై ద్రుష్టి పెట్టకుండా మీలో మీకు సమన్వయము లేకుండా, ప్రతిపక్షలను విమర్శిచడం ఏంటని ప్రశ్నిచారు. మీరు అభిరుద్ది పై ద్రుష్టి పేటండి. మీ బెదిరిపులకు ఎవరు భయపడరు. ఎడరిగా ఉన్న దేవరుప్పుల మండలాన్ని సస్యాశామాలము చేసిన ఘనత మా దయాకర్ రావు ది. మీరు దయాకర్ రావు ను విమర్శించే స్థాయి మీది కాదు. మీరు అభివృద్ధి చేసి చూపెటండి. 14 నెలలుగా నియోజకవర్గం లో చేసింది ఏమి లేదన్నారు.

మీకు అభిరుద్ది చేయడం చేతకాక, మీకు మీకు పడక మా మాజీ మంత్రిని విమర్శిచే స్థాయి యా మీది..?దముంటే అభిరుద్ది పై చర్చకు రండి అని అన్నారు. పాలకుర్తి అభిరుద్ది ప్రదాత దయాకర్ రావు ను, విమర్శిస్తే చూస్తూ లేదన్నారు. మీరు ఎన్నికలో, అమెరికా డబులు తెచ్చి సంతలో పశువులను కొనట్ల కొన్న ఘనత మీది.. భారత పౌర సత్వం లేని మీరు విజిటింగ్ విస్సా మీద వచ్చి రాజకీయాలు చేసేది మీరు.. పంటలు ఎండి పోతున్న పట్టిచుకోకపోవడం మీ చేతకాన్నితనం.. మీకు ముందస్తు ప్లాన్ లేదు..మీకు అభిరుద్ది చేయడం చేత కాదు. చేతనైతే నియోజకవర్గంలో అభిరుద్ది చేసి చూపేటండి..దయాకర్ రావు సూర్యుడు లాంటి వాడు. సూర్యుడు మీద ఉమేతే మీ మీదే పడుతుంది. అక్రమ కేసులను బి.ఆర్.ఎస్ పార్టీ కండిస్తుంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్త శుద్ధితో మాట్లాడాలని,బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధమా?పాలకుర్తి నియోజక వర్గంలో నీళ్ళు లేక రైతులు అరిగోసా పడుతుంటే మీ ఎమ్మెల్యే అమెరికాకు టూర్ కు వెళ్లారని,మా నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజల కష్ట సుఖాలు తెలుసుకాబట్టి ప్రజల్లో ఉన్నాడని,పాలకుర్తి అభివృద్ధి ప్రదాత ఎర్రబెల్లి అని,మీ తప్పులను ఎండగట్టినందుకు మీడియా జర్నలిస్టులపై బలవంతంగా కేసులు పెడుతున్నారని,దయాకర్ రావు చేసిన అభివృద్ధి తప్పా మీరు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని,దయాకర్ రావు తెచ్చిన పథకాలను పూర్తి చేసే సత్తా లేదుకానీ మీరు మా నాయకుడిని విమర్శిస్తారా?మీ స్థాయి బట్టి మాట్లాడాలని, కోవర్టులు మీ పార్టీలోనే ఉంటే మీరే సరిదిద్దుకునే పరిస్థితి లేదని,మీ అసమర్ధత వల్లే మీ పార్టీ నుండి మా పార్టీలోకి వస్తున్నారని,దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి 19అవార్డులు వచ్చాయంటే అది కేవలం మా నాయకుడి గొప్పతనమని,మీ లాగ చిల్లర రాజకీయాలు మేం చేయలేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోజీసీసీ మాజీ చైర్మన్ ధారావత్ మోహన్ గాంధీ నాయక్,దేవరుప్పుల, కొడకండ్ల, పెద్దవంగర, రాయపర్తి, తొర్రుర్ మండలాల అధ్యక్షులు తీగల దయాకర్, సిందే రామోజీ, ఈదురు ఐలయ్య, మునావత్ నర్సింహా నాయక్, పసుమర్తి సీతారాములు,రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్,పెద్దవంగర మాజీ జడ్పీటీసీ శ్రీరామ్ కమలాకర్,మాజీ ఎంపీపీ లు జినుగు అనిమిరెడ్డి, తూర్పాటి అంజయ్య,నియోజకవర్గ నాయకులు బబ్బూరి శ్రీకాంత్, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి,పేరం రాము, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు బానోత్ రాజేష్ నాయక్, దేవరపుల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్ సింగ్ నాయక్,మండల ప్రధాన కార్యదర్శులు మాచర్ల ఎల్లయ్య, చింత రవి, పూస మధు, బిందు శ్రీనివాస్, కుర్ర శ్రీనివాస్, మహేందర్ నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పెనుగొండలో రక్తదాన శిబిరం



కేసముద్రం,మార్చి 9, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం, పెనుగొండ గ్రామంలో మాధవపెద్ది ఉపేందర్ రెడ్డి , పెనుగొండ యువజన సంఘం సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ శాఖ ఆదివారం రక్త దాన శిబిరం నిర్వహించింది. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ రక్తదాన శిబిరం లో సేకరించిన 53 యూనిట్ ల రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రి లోని బ్లడ్ బ్యాంక్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి మాధవపెద్ది వెంకట్ రెడ్డి, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు గొర్రె వెంకన్న, మాధవ పెద్ది ఉపేందర్ రెడ్డి, డాక్టర్ హితేష కుమార్,బ్లడ్ బ్యాంకు సిబ్బంది వెంకన్న , పెనుగొండ గ్రామ ప్రముఖులు, యువకులు పాల్గొన్నారు. కాగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన పెనుగొండ గ్రామ ప్రజలకు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ అభినందనలు తెలిపారు.

### నకిలీ మందులు కొని రైతులు మోసపోవద్దు

### రైతులకు సమాచారం అందించాలి

### - మండల వ్యవసాయ అధికారి పి. వాహిని



దంతాలపల్లి మర్చి09(సూర్య న్యూస్)మండలంలోని పలు గ్రామాలలో (వేములపల్లి, కుమ్మరి కుంట్ల, రేపోణి) తక్కువ ధరకే మంచి కంపెనీ మందులు( పెస్టిసిడ్స్) అని చెప్పి రైతులకు నకిలీ మందులు అమ్మడం జరుగుతుంది మండల వ్యవసాయ అధికారి పి. వాహిని ఆదివారం ఒక ప్రకటనలో తెలియజెశారు . ఈ సంబంధించిన వ్యక్తి గుంజ సైదులు అనే, వ్యక్తి తుంగతుర్తి మండలం సంగెం గ్రామం, సూర్యాపేట జిల్లా కు చెందిన వ్యక్తి గ్రామాలలో తిరుగుతూ రైతులను నేరుగా సంప్రదించి ఈ మందుల అమ్మకాలు చేయడం జరుగుతుంది. ఇతని మీద పెద్ద వంగర పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు కావడం జరిగింది.కావున రైతులెవరు ఇలాంటి వ్యక్తులు అమ్మే నకిలీ మందులను కొనుగోలు చేసి మోసపోకూడదు. ఈ విధంగా ఎవరైనా గ్రామాల్లో తిరుగుతూ మందులను అమ్మే ప్రయత్నం చేస్తుంటే వెంటనే వ్యవసాయ శాఖ వారికి గాని పోలీసు శాఖ వారికి సమాచారం అందించగలరు

# ఏప్రిల్ 27 న జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలి



### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పాలకుర్తి మార్చ్ 09 మేజర్ న్యూస్ (సూర్య) ఏప్రిల్ 27 న జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.పాలకుర్తి మండల కేంద్రంలో సోమేశ్వర ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ ఈ మధ్యనే కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీ చేసిన సర్వే లో ఇప్పుడు ఎన్నికలు పెట్టిన బిఆర్ఎస్ పార్టీ కే ప్రజల మద్దతు ఉంటుందన్నారు.అందుకే ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి వెనుకడుగు వేస్తుందని అన్నారు.అందుకే నియోజవర్గంలో ఉన్న అన్ని గ్రామాల నాయకులు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజల సమస్యల మీద పోరాటం చచేయాలనీ, నాయకునిగా మంచి అవకాశాలు వస్తాయని అన్నారు.మళ్ళీ మన ప్రభుత్వమే వస్తుందని నాయకులు కార్యకర్తలకు తెలియజేశారు.ఈ సమావేశం లో నియోజకవర్గ స్థాయి పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ ల్లో మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి



### - గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

### - సంఘం రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య

దంతాలపల్లి మార్చి09(సూర్య న్యూస్) తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) దంతాలపల్లి మండల స్థాయి విస్తృత సమావేశం కందగట్ల యాకయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో చాగంటి వెంకటయ్య యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గ్రామాలలో పారిశుధ్యం మంచినీటి సరఫరా వీధిలైట్లు ప్రభుత్వ కులగణన సర్వే మరియుప్రభుత్వం చేపట్టెఅనేక కార్యక్రమాలలో అనేక సంవత్సరాలుగా పనులు చేస్తున్న అనేక ప్రభుత్వాలు మారిన కనీస వేతనాలు అమలుకు నోచుకోక చాలా దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారని 2019లో జీవో నెంబర్ 51 వచ్చిన తర్వాత మల్టీ పర్పస్ వర్కర్ విధానంతో అనేక సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని కరెంటు సరఫరా ట్రాక్టర్ నిర్వహణ ఇతర పనులలో నైపుణ్యం లేని పనుల వలన రాష్ట్రంలో పంచాయతీ కార్మికులు అనేకమంది చనిపోయారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని జీవో నెంబర్ 51 ని సవరించాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలనిప్రస్తుతం జీవో నెంబర్ 60 ప్రకారం ఉద్యోగులను అందరికీ వేతనాలు చెల్లించాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని అందర్నీ పర్మినెంట్ చేయాలని పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని ప్రతి కార్మికునికి 15 లక్షల రూపాయల తగ్గకుండా ఇన్సూరెన్స్ అమలు చేయాలని కోరారు రాష్ట్రంలో మల్టీ పర్పస్ వర్కర్ విధానం వల్ల ఆదివారం గాని పండుగ సెలవులు గాని పని గంటలు గాని లేకుండా కట్టు బానిసల్ల పనులు చేయిస్తున్నారని ఇటువంటి విధానం మారాలని రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం మార్పును తీసుకొస్తా అన్నదని కానీ గ్రామపంచాయతీ కార్మికులకు మెడకు ఉరితాడుగా బిగించుకొని ఉన్న మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయడానికి నిర్ణయం తీసుకోవడం లేదని మా పంచాయతీ ఉద్యోగ కార్మికులకు మార్పును తీసుకురావాలని అందరికీ కనీస వేతనాలు అమలు చేస్తానని మేనిఫెస్టోలో పెట్టి అనేక ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ ఈ ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యల పట్ల పట్టించుకోవడంలేదని రాష్ట్రంలో త్వరలో జరిగే బడ్జెట్ సమావేశాల సందర్భంగా పంచాయతీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల ఒకటో తారీకు వేతనాలు చెల్లిస్తానని ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే రెండు నెలలు అయిపోయిన అమలు కాలేదని రాష్ట్రంలో బకాయి పడిన వేతనాలను వెంటనే చెల్లించాలని తక్షణమే వేతనాల చెల్లింపులకు నిర్ణయం తీసుకొని అమలు చేయాలని లేనియెడల రాష్ట్రంలో ఉద్యమాలను ఉధృతం చేస్తాం అని డిమాండ్ చేశారు మరియు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హాజరైన మహిళలను సాలువులతో సన్మానించడం జరిగినదికార్యక్రమంలో బండ్ల అప్పి రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శ ఎండి మహినుద్దీన్ జిల్లా అధ్యక్షులు వివిధ గ్రామాల సిబ్బంది పాల్గొన్నారు అనంతరం నూతన కమిటీని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగినది గౌరవ సలహాదారు. గోనెల ఎల్లయ్యఅధ్యక్షులు కందగట్ల యాకయ్య ప్రధాన కార్యదర్శి కారెం సురేష్ ఉపాధ్యక్షులు ధనికన కంట్లమయ్య బండి యాక నాదం. సహాయ కార్యదర్శి పూర్ణచందర్ ప్రచార కార్యదర్శి సోమవారం సైదులు కోశాధికారి పఢిదం సోమలింగం కార్యవర్గ సభ్యులు పంతం వెంకటవీరయ్య వెంకటేశ్వర్లు,రామయ్య ,గంగమ్మ,మల్లమ్మ,బద్రు శ్రీనివాస్,మౌనిక,అశోక్

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వాడ వృద్ధులను ఘనంగా సన్మానించిన తేజోమయి మాలకుల సంక్షేమ సంఘం



కాజీపేట ఫిబ్రవరి 09 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణం బాపూజీ నగర్ లో గల పోచమ్మ గుడి ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాపూజీ నగర్ కాలనీ లో గల వృద్ధ మహిళలను ఆహ్వానించి వారిని శాలువాలతో సన్మానించి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మర్యాద కృష్ణ మాట్లాడుతూ సృష్టి కి మూలం స్త్రీ మూర్తి గనుక అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జరుగుతున్న ఈ కార్యక్రమం కు వచ్చిన ప్రతి మహిళకు నా హృదయపూర్వక నమస్కారాలు. మహిళా దినోత్సవం అనగానే ఎక్కువగా ఉద్యోగస్తులను, రాజకీయ నాయకురాళ్లను, వ్యాపార వేత్తలను మరియు ఇతర రంగాలలో రాణిస్తున్న మహిళలకు సన్మానాలు, పురస్కారాలు చేస్తుంటారు. కానీ, తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వృద్ధ మహిళలను ఏకం చేసి వారితో వారి కుటుంబ సభ్యులను జతపరిచి, కాసేపు కాలక్షేపం చేయించాలన్న మా సంఘం ఆలోచన మేరకు నేడు దాన్ని పాటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన వృద్ధులు వారి కొడుకులు, కూతుళ్లు, మనవళ్లు, మనమరాలతో వారు గడిపిన మధుర క్షణాలను వారి కళ్ళల్లో నుంచి స్పష్టంగా మా సంఘం ద్వారా వారి రక్తసంబంధీకులకు చూపించడం జరిగింది. ఇంతటి మధుర క్షణాలను వారికి అందించినందుకు ఆ తల్లుల కుటుంబ సభ్యులు తేజోమయి మాల కులం సంక్షేమ సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. కాలక్షేప కార్యక్రమాలు ముగిసే సమయానికి మహిళా తల్లులకు ఘనంగా సన్మానించి, సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బండి విజయ్ కుమార్, కోశాధికారి పప్పుల గోవర్ధన్, సిహెచ్ కొమ్మాలు, జానపట్ల యాదగిరి, కాలమల మహేందర్, బండి రామచందర్, పడిదల శేఖర్ (బాచి), కాళేశ్వరం వెంకటేష్, బరాబర్ ఉప్పుల్ రావు, బండారి నరసింహారావు, పట్నం మనోహర్, అల్వాల అనిల్, సింగారపు రాజు, రామ్ వెంకట్రావు, మరియాల ప్రవీణ్, పరిష సురేష్, పరీష రాజు, గొడుగు కేశవులు, కాలమల జగన్ కలిసి రత్నమ్మ, కనకమ్మ, అనసూర్య, శ్రీదేవి, వెంకటలక్ష్మి, లక్ష్మీబాయి, రామ్ సుచిత్ర, సుజాత, భాగ్యాలను ఘనంగా సన్మానించడం జరిగింది.

## భారీగా పీడీఎస్ బియ్యం పట్టివేత



పెద్దవంగర, మార్చి 9, (సూర్య న్యూస్)భారీగా పిడిఎస్ బియ్యం అక్రమంగా సరఫరా చేస్తూ పోలీసులకు పట్టుబడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఆదివారం స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొరిపెల్లి ఎక్స్ రోడ్ వద్ద పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మేకల నాగయ్య ముద్రాయగూడెం ,గ్రామానికి చెందిన డ్రైవర్ అయితే కృష్ణ కొత్తపేటకు చెందిన డీసీఎం వ్యాన్ లో హైదరాబాదుకు 120 క్వింటాళ్ల 4,68,000/రూపాయల విలువ గల పిడిఎఫ్ బియ్యాన్ని తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ పంచనామ నిర్వహించి అట్టి వాహనాన్నిసీజ్ చేసి,వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# కామ్రేడ్ రవి అన్న ఆశయాలను కొనసాగిస్తాం

**- ఖమ్మం వర్ధంతి సభకు ప్రజలు భారీగా తరలి రావాలి**

**-డివిజన్ కార్యదర్శి ఊడ్గుల లింగన్న**



దంతాలపల్లి మర్చి09 (సూర్య న్యూస్)విప్లవ మేధావి ప్రతిఘటన ఉద్యమ దళపతి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవి అన్న 9వ వర్ధంతి సభను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 11న ఖమ్మం నగరంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈరోజు గోడపత్రికని దంతాలపల్లి. మండల కేంద్రంలో. ఆవిష్కరించటం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ. తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న. మాట్లాడుతూ తిరుమలాయపాలెం పిండిపోలు గ్రామంలో పుట్టి విద్యార్థి దశలోనే ఈ దేశంలో ఉన్నటువంటి అర్ధ వలస అర్ధ భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించి ఆ స్థానంలో వ్యవసాయక విప్లవాన్ని ఇరుసుగా చేసుకుని కార్మిక వర్గ నాయకత్వాన నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని భావించి అందుకు దీర్ఘకాలిక ప్రజాయుద్ధ అందాయే సరియైన మార్గమని అది ప్రతిఘటన ఉద్యమ సిద్ధాంత అవగాహనతోనే వీలవుతుందని 1968లో అజ్ఞాతంలోకి వెళ్లాడు గోదావరి లోయ పరివాహ ప్రాంతంలో ఆత్మరక్షణ దళాలు ఏర్పాటు చేసి ఆ దళాలకు అధిపతిగా ఉంటూ పేదలకు లక్షల లక్షలాది ఎకరాలు భూములు పంచడం జరిగింది అన్నారు అంతేకాదు దేశంలో ప్రజలు ఎదుర్కొన్నటువంటి సమస్యలు పరిష్కారం కావాలంటే పార్టీకి ప్రజా సంఘాలు ఉండాలని ప్రజా సంఘాలు పెట్టి ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి విద్యా వైద్యం పంటలకు గిట్టుబాటు ధరలు ఫీజు రియంబర్స్మెంట్ కార్మిక సమస్యలు భూ సమస్యలు తాగునీటి కోసం సాగునీటి కోసం ప్రాజెక్టుల నిర్మాణం కోసం అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు రవన్న ఎంచుకున్న కర్తవ్యాన్ని పరిపూర్తి చేయటం కోసం న్యూ డెమోక్రసీ కార్యకర్తలు ముందుకు కదలాలని అలా కదిలిన రోజే ఆయనకు మన అర్పించే నిజమైన నివాళి అన్నారు ఈ కార్యక్రమంలో. అఖిల భారత రైతు కూలీ సంఘం తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఇరుగు నాగన్న డివిజన్ నాయకులు ఎస్ కే సాజన. వలపు సాయిలు వంశి. వెంకట్ రెడ్డి వీరన్న రమేష్ క్రాంతి యాకన్న.నాయకులు.తదితరులు .పాల్గొన్నరు

# పొగ మంచుతో వరి పంటలకు కష్టకాలం



**మునుపెన్నడూ లేని విధంగా మంచు వాతావరణం,**

**యాసంగి వరి పంటలకు మంచుతో చీడపీడల బెడద ఎక్కువ,**

**రాత్రి చలి, ఉదయం మంచు, మధ్యాహ్నం ఎండ, వింత వాతావరణం,**

**అర్థం కాని వాతావరణ కష్టాలు,,**

**ఆందోళనలో రైతన్నలు,,**

పెద్దవంగర మార్చి 9 (సూర్య న్యూస్)మునుపెన్నడూ లేని విధంగా యాసంగి వరి పంటలకు పొగ మంచు వల్ల వరి పంటలకు కష్టకాలం వచ్చిందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు రోజుల నుండి ఊహించని విధంగా రాత్రి పగలనే తేడా లేకుండా వాతావరణం ఒక్కసారిగా మారిపోవడాన్ని చూసి రైతన్నలు లబోదిబోమంటున్నారు. రాత్రి చలి, ఉదయం మంచు, మధ్యాహ్నం అత్యధిక ఎండ, ఈ మూడు వాతావరణ పరిస్థితులు వరి పంటలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని, ఇంతకుముందు ఎన్నడూ కూడా ఈ విధంగా లేవని రైతన్నలు వాపోతున్నారు. ఉదయం 10 గంటల వరకు మబ్బుతో కూడిన మంచు తుఫాను పడడం వరిపై పంట నష్టాన్ని కలిగిస్తాయని, అదేవిధంగా పంటలు చీడపీడలకు ఎక్కువ గురికావాల్సి వస్తుందని, వరి పంట ఈనే దశలో మంచు ఎక్కువగా రావడం వలన క్రిమి కీటకాలు ఎక్కువగా వ్యాపించి పంట నష్టాన్ని ఏర్పరుస్తాయి. దీనితో పంట దిగుబడి తగ్గుతుందని, రైతన్నలు బాధపడుతున్నారు.



గత కాలంలో ఎన్నడూ లేని విధంగా వాతావరణ పరిస్థితులు వరి పంటలకు అనుకూలించకపోవడం విచారకరమని, వాతావరణాన్ని బట్టి ఎప్పటికప్పుడు రైతులకు వివిధ రకాల మందులను పిచికారి చేయడం వలన ఆశించిన దిగుబడి వస్తుందని అవగాహన కల్పిస్తున్నామని మండల వ్యవసాయ అధికారి స్వామినాథ్ తెలిపారు.



వరి పంట ఈనే దశకు వచ్చిన గాని మూరెడు పొడవు పెరగకపోవడం వాతావరణ పరిస్థితులే కారణమని,ఎంత పెట్టుబడి పెట్టిన బూడిదలో పోసిన పన్నీర్ అయ్యిందే తప్ప ఆశించిన దిగుబడి వస్తుందనే నమ్మకం లేదని రైతు వల్లపు సంతోష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.

## చికిత్స పొందుతూగీత కార్మికుడు మృతి
## ఎస్సై రమేష్ బాబు
## మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన గ్రామ నాయకులు



నెల్లికుదురుమార్చి 9 మేజర్ న్యూస్(సూర్య) మండలానికి చెందిన గీత కార్మికుడుప్రమాదం జరిగి చికిత్స పొందుతూమృతి చెందినసంఘటన మండలంలో చోటు చేసుకుంది.ఆదివారంఎస్సై తెలిపిన వివరాల ప్రకారంమండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామానికి చెందినరావుల రవీందర్ గౌడ్(57) ఫిబ్రవరి 28నతాడిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు జారీ పడిపోవడంతోవరంగల్ ప్రైవేటు ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి,మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని కార్పొరేట్ హాస్పిటల్ కితరలించి వైద్యం చేయిస్తున్న నేపథ్యంలో ఆదివారంచికిత్స పొందుతూమృతి చెందినట్లుతెలిపారు.మృతుని కుమారుడు రావుల సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసుకుని పోస్టుమార్టంకోసం ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**రవీందర్ మృతదేహానికినివాళులర్పించిన గ్రామ నాయకులు.....**

ఎర్రబెల్లి గూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొమ్మర అశోక్,మాజీ ఎంపిటిసి బత్తిని అనిల్ మృతదేహాన్ని సందర్శించి,పూల మాలలు వేసి నివాళులర్పించి,కుటుంబాన్ని ఓదార్చారు.పరామర్శించిన వారిలోమాజీ పిఎసిఎస్ చైర్మన్ పొనుగోటి రామారావు,మాజీ సర్పంచులు బొమ్మర ఎల్ల గౌడ్,బండారి మల్లయ్య,గౌడ సంఘం అధ్యక్షులు పల్లె వెంకట్రాములు,ఉపాధ్యక్షులు ముంజాలవెంకట్రాములు,కార్యదర్శి గొల్లపల్లిసురేష్ తదితరులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు టిప్పర్ డ్రైవర్ మృతి






ధర్మసాగర్ మార్చి 9 (మేజర్ న్యూస్) ప్రమాదవశాత్తు టిప్పర్ డ్రైవర్ మృతి చెందినట్లు ధర్మసాగర్ ఎస్సై జానీ పాషా తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం మడికొండ గ్రామానికి చెందిన చేపూరి అనిల్ గత కొంతకాలంగా టిప్పర్ నడుపుతున్నాడని ఆదివారం ఉదయం ఎలుకుర్తిలో నీ శంకర్ రెడ్డి వెంచర్ లొామట్టి పోయడానికి వచ్చి ప్రమాదాన్ని గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన తెలిపారు. టిప్పర్ మట్టి లోడ్ తో వచ్చి కుమ్మరించిన అనంతరం జాకిదించకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందనీ ఎస్ఐ వివరించారు . జాకీ దిగిపోకపోవడంతో వెంచర్లో ఉన్న ఆర్చిక తగిలి లారీ క్యాబిన్ పై కూలిపోవడం తో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు.కాగా మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లుగా ఆయన తెలిపారు. భార్య ఊర్మిల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ పూర్తయ్యాకే గ్రూప్స్ ఫలితాలు విడుదల చేయాలి







## ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నేతృత్వంలో రిలే నిరాహార దీక్ష లు

ధర్మసాగర్ మార్చి 9 (మేజర్ న్యూస్) రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పూర్తయ్యాకనే గ్రూప్స్ ఫలితాలను విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఆదివారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీల నేతృత్వంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోంపల్లి రమేష్ అధ్యక్షతన ఈ నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శాంతి సాగర్ లు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోరే కులాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 లతోపాటు వివిధ పోటీ పరీక్షల ఫలితాలు ప్రకటించ రాదని వారు కోరారు. ఫలితాలు వెల్లడిస్తే ఎస్సీ కులాలకు నష్టం వాటిలతోని వర్గీకరణ ఫలాలు అనుభవించాలంటే కచ్చితంగా వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేసిన బీదపనే పోటీ పరీక్షల ఫలితాలను వెల్లడించాలని అన్నారు. హాస్టల్ వార్డెన్లు, అధికారుల ఫలితాలను ప్రకటిస్తున్నట్లుగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించడం ముమ్మాటికి ఎస్సీ వర్గీకరణ పై జరుగుతున్న కుట్రేనని వారన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎస్సి ఉవ కులాలకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు వర్గీకరణ అవుతే మంచి ఉద్యోగాలు వస్తాయన్న ఆశతో పలువురు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారానే ఉద్యోగ భర్తీలు చేపిచ్చి ప్రభుత్వం ఎస్సి ఉపకులాలపై కరుణ చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పుట్ట ప్రదీప్ ,శంకర్ ,ప్రణయ్, చైతన్య, స్వామి ,అభిషేక్, ప్రవీణ్, సంపత్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# మహాసభకు తరలివెళ్లిన పద్మశాలీలు



జెండా ఊపి ప్రారంభించిన గుండు సుధారాణి



వరంగల్ ప్రతినిధి మార్చి9 మేజర్ న్యూస్(సూర్య)హైదరాబాద్ లో జరిగే పద్మశాలీల మహాసభకు వరంగల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో పద్మశాలి కులస్తులు తరలివెళ్లారు. ఆదివారం హైదరాబాద్ నాంపల్లి లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరిగే పద్మశాలీల మహాసభకు పద్మశాలీలందరూ విచ్చేసి విజయవంతం చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్,మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి అన్నారు. పద్మశాలీ మహాసభకు తరలివెళ్లే వాహనాలను కొత్తవాడ లోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సెంటర్ వద్ద గుండు సుధారాణి జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు కీ.శే.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి గుండు సుధారాణి తో కలిసి పద్మశాలి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ వద్నాల నరేందర్,వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్, పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్,జిల్లా గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్ బాబు,కార్పొరేటర్లు గుండేటి నరేందర్,గుండు చందన పూర్ణచందర్,కార్యదర్శి గోరంటల రాజు,పోపా జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్,విద్య విభాగం కార్యదర్శి నందాల చందర్ బాబు,మాజీ కార్పొరేటర్లు ఎలుగం సత్యనారాయణ, బాసాని శ్రీనివాస్, పద్మశాలి నాయకులు బైరి శ్యాంసుందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేద్దాం



ధర్మసాగర్ మార్చి 9 (మేజర్ న్యూస్) స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్ కోరారు. స్థానిక ఎమ్మెల్యే మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఆదేశానుసారంగా మండలంలోని సోమదేవరపల్లి, దేవునూరు, నారాయణగిరి, ముప్పారం, రాపాక పల్లి గ్రామాల్లో ఆదివారం సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొని ఆయా గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు బొడ్డు ప్రదీప్ కుమార్, మునిగాల యాకుబ్, మంద ఆరోగ్యం,మొట్టేయమిని, చిలక విన్ను, బొడ్డు లెనిన్, దివాకర్, రాజ్ కుమార్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన



భీమదేవరపల్లి, మార్చి 09(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ, ఎన్ఎస్ఎస్, మండల యూత్ కాంగ్రెస్ సంయుక్తంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్ కిషన్ రావు, ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ సౌమ్య మాట్లాడుతూ ఒకరి రక్తదానం ముగ్గురి ప్రాణాలు నిలబెడుతుందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత పాల్గొనడం అభినందనీయమన్నారు. శిబిరంలో సుమారు 50 మంది రక్తదానం చేయగా, నిర్వాహకులు వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఇందులో కొత్తకొండ దేవస్థాన మాజీ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్, నాయకులు గజ్జల రమేష్, బొల్లంపల్లి రమేష్, శ్రీకాంత్, అనిల్, వల్లెపు మహేందర్, నితిన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

### 2004-05 విద్యార్థుల అపూర్వ సమ్మేళనం





నెల్లికుదురు మార్చి 9 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామంలోప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యను అభ్యసించిన 2004-2005 విద్యార్థులు ఆదివారం అపూర్వ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్య నేర్పిన గురువులకు వందనం చేస్తూఒక ప్రాంతంలో కలిసి చదువుకున్న విద్యార్థులు వేరువేరు చోట్లలోనివసిస్తూ ఉరుకుల పరుగుల జీవితంలోస్నేహ బంధానికి కూడా సమయం కేటాయించాలనినిశ్చయిం చుకొనిఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. స్నేహితులందరూ వారి పూర్వ అనుభవాలను గుర్తు చేసుకుంటూసంతోషంగా గడిపామని అన్నారు.

# బాల్య మిత్రుల ఆత్మీయ సమ్మేళనం



వరంగల్ ప్రతినిధి మార్చి9 మేజర్ న్యూస్(సూర్య) ఖిలా వరంగల్ మండలం మామునూరు ప్రాథమికోన్నత పాఠశాలలో 1978 -79. ఏడవ తరగతి బ్యాచ్,1981- 82 10వ తరగతి బ్యాచ్ బాల్య మిత్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.వి ఎస్ పి ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి ఉపాధ్యాయ గురువులు దిడ్డి లక్ష్మీనారాయణ,చీకటి సమ్మయ్య,వీరనారాయణ, భద్రయ్య,బాబురావు, దామోదర్ ముఖ్య అతిథులుగా హాజరై పూర్వ విద్యార్థులతో ఆత్మీయ అనురాగాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డిఎస్పి మన్నె బిక్షపతి,మన్నె రవీందర్ కల్వకోట్ల ఆర్ట్ కుమార్ స్వామి ఊరుగొండ జితేందర్ సాంబారి సురేందర్ పుష్ప సుజాత సరస్వతి ఉష కళావతి రమాదేవి తదితరులు పాల్గొని విద్యార్థి దశలోని జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.ఈ సందర్భంగా గురువులైన ఉపాధ్యాయులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించి సన్మానించారు.

## భాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నేతల చేయూత





వరంగల్ ప్రతినిధి మార్చి9 మేజర్ న్యూస్(సూర్య)బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు చేయుతనందించి ఉదారతను చాటుకున్నారు. మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన ఎండీ ఖలీల్,నిమ్మనబోయిన రమేష్ లు ఇటీవల మరణించగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం జిల్లా నాయకులు సహృదయ చోటు బాయ్ (సహృదయ ఫౌండేషన్)ఇరు కుటుంబాలకు 50కిలోల చొప్పున బియ్యం అందజేయగా,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ ఖలీల్ కుటుంబానికి రెండు వేల రూపాయలు,రమేష్ కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐనవోలు దేవస్థానం కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు తూల్ల రవి, నాయకులు వలిపాషా,గజ్జెల సదయ్య,నాంపల్లి యాదగిరి,గుంటి కుమారస్వామి,మడత ప్రశాంత్, తీగల సునీతా గౌడ్,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

### -బేకరీ, కిరాణా షాపుల్లో చోరీ.
### -యాభై వేల నగదు చోరి.

కురవి మార్చి 9 మేజర్ న్యూస్ (సూర్య ):కురవి మండల కేంద్రములోని భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆలయానికి అతి సమీపంలో గల మధు బెంగుళూరు బేకరీ, అయ్యాంగార్ బేకరీ, మోక్ష సాయి కిరాణాషాపుల్లో శనివారం అర్ధరాత్రి చోరీ జరిగింది.హా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శనివారం రాత్రి 10గంటల తర్వాత షాపు యజమానులు షాపు మూసి తాళం వేసి వెళ్లారు. అర్ధరాత్రి సమయంలో దొంగలు షట్టర్ తాళం పగులగొట్టి షాపుల్లోకి ప్రవేశించారు. అయ్యాంగార్ బేకరీలో 50000 వేల నగదు ఎత్తుకెళ్లారు. ఆదివారం ఉదయం షాపు తెరవడానికి వెళ్లిన యాజమాన్యం షెట్టర్ తీసి ఉండడంతో చోరీ జరిగిందని అనుమానించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీస్ లు కేసు నమోదు చేసుకొనిహాసి సి కెమెరాల ద్వారా ఆధారాలను సేకరిస్తూ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ.



కురవి మార్చి 9,మేజర్ న్యూస్ (సూర్య ):సీరోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసిన ఓ ఇంటిని టార్గెట్ చేసుకొని ఆదివారం మధ్యాహ్నం దొంగలు చోరీకి పాల్పడ్డారు. సీరోల్ ఎస్సై నగేష్ తెలిపిన వివరాల ప్రకారం సీరోల్ మండలం ఉప్పరిగూడెం గ్రామంకు చెందిన తల్లాడ ఉమేష్ అనే వ్యక్తి ఆదివారం ఉదయం11:30 గంటలసమయంలో తన కుటుంబం తో కలిసి కురవి దేవస్థానం కు వెళ్ళాడు. తిరిగి మధ్యాహ్నం 2:30కి ఇంటికి చేరుకోగా ఇంటికి వేసిన తాళం పగల గొట్టి గుర్తు తెలియని దొంగలు నగదు 100000/- రూపాయలు చోరి జరిగినట్లు గమనించిన బాధితుడు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి క్లూస్ టీమ్ సహాయం తో ఆధారాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

# గాండ్ల కులస్థుల సంక్షేమానికి, అభివృద్ధికి, అభ్యున్నతికి కృషి చేస్తా







**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**
**లిఅఖిల గాండ్ల తెలికుల సంఘం హనుమకొండ జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహొత్సవ కార్యక్రమానికి హాజరైన ఎంపీ డా.కడియం కావ్య**

ధర్మసాగర్ ,మార్చి 9, మేజర్ న్యూస్ సూర్య,గాండ్ల కులస్తుల సంక్షేమానికి, అభివృద్ధికి, అభ్యున్నతికి కృషి చేస్తానని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఆదివారం పెద్ద పెండ్యాల ఆర్ కె గార్డెన్స్ లోఅఖిల గాండ్ల సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం మహొత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా రాణించినప్పుడే సమాజంలో గౌరవం దక్కుతుందన్నారు. మహిళలు ఉద్యోగ పరంగా, రాజకీయ పరంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అధ్యక్షుడు డా.జక్కం సురేదర్ చేస్తున్న సామాజిక, సేవా కార్యక్రమాల వల్ల అధ్యక్షుడిగా ఎన్నిక కావడం జరిగిందని అన్నారు. గానుగ నూనెలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తున్నాయని వెల్లడించారు. గాండ్ల కులస్తులు ఐకమత్యంగా వారి హక్కుల కోసం పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గాండ్ల కులం అభివృద్ధికి తనవంతు సహాయం చేస్తానని, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. తన ఎంపీ లాడ్స్ నుండి గాండ్ల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు ఇస్తానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, రాష్ట్ర మహిళా అధ్యక్షులు అన్నపూర్ణ, రాష్ట్ర మహిళా ట్రెజరర్ పుష్పలత, జిల్లా మహిళా అధ్యక్షులు ఉమా, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాము, అధ్యక్షులు జక్కం సురేందర్, ప్రధాన కార్యదర్శి శివ తదితరులు పాల్గొన్నారు.

**ఎఫ్ బి ఓ అవినీతిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు**
**గుప్తనిధుల వేట సాగించినట్లు ఆరోపణలు..!**
**తవ్వకాలకు సహకరించని వాచర్ల తొలగింపు..?**
**గతంలో సస్పెండ్ అయినా మారని తీరు..!**



భీమదేవరపల్లి, మార్చి 09(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి అటవీశాఖ రేంజ్ లో బీట్ ఆఫీసర్ గా పనిచేస్తున్న సంతోష్ నాయక్ పై అనేక ఆరోపణలు ఉన్నాయి. కర్ర వ్యాపారం చేసే వారి నుంచి పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం. నెల నెల మామూళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తుండడంతో సదరు వ్యాపారులు అతని ఆగడాలను అటవీశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలుస్తోంది. నిబంధనల మేరకే కర్ర వ్యాపారం చేస్తున్న తమను బీట్ ఆఫీసర్ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని కర్ర వ్యాపారులు వాపోయారు. ఈ మేరకు అటవీశాఖ అధికారులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ఇటుక బట్టీల వ్యాపారుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఈ అధికారిపై ఆరోపణలున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామ శివారులో ఎద్దడుగు బండ వద్ద గుప్తనిధుల కోసం తవ్వకాలకు ప్రయత్నించినట్లు సమాచారం మేరకు తెలుస్తుంది. దీనికి స్థానిక ఆటవీ శాఖలో పనిచేసే వాచర్ల సహకారం కోసం ఒత్తిడి చేయగా వారు నిరాకరించారని తెలుస్తోంది. వాచర్లు సహకరించకపోవడంతో వారిని పనిలో నుంచి తప్పించినట్లు మండలంలో పలువురు చర్చించుకుంటున్నారు. గతంలో అనేకసార్లు సస్పెండ్ అయిన బీట్ ఆఫీసర్ ప్రవర్తన మారకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. అటవీశాఖ ఉన్నతాధికారులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న బీట్ ఆఫీసర్ పై ఇప్పటికే విచారణ చేపట్టినట్లు సమాచారం. సదరు అధికారిపై అటవీశాఖ ఉన్నతాధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# అఖిలభారత పద్మశాలి మహాసభకు తరలి వెళ్లిన కాశీబుగ్గ పద్మశాలీలు

వరంగల్ టౌన్, మార్చి 9 ,మేజర్ న్యూస్ సూర్య,హైదరాబాద్ నాంపల్లిలో ఎగ్జిబిషన్ గ్రౌండ్లో లో జరిగే అఖిల భారత పద్మశాలి 17వ మహాసభకు ఆదివారం కాశీబుగ్గ పద్మశాలి కులస్తులు సభకు భారీగా తరలి వెళ్ళినారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అఖిల భారత పద్మశాలి పట్టణ గౌరవ అధ్యక్షులు,20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్ ,వరంగల్ అఖిలభారత పట్టణ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రాజు,వేముల నాగరాజు, వెలిశాల బాబు, డాక్టర్ మామిడి ఈశ్వరయ్య, గుర్రపు సత్యనారాయణ, అల్లి అజయ్ బాబు, ఆకేన వెంకటేశ్వర్లు ,సామల వెంకటస్వామి,బొద్దుల కుమార్, 20వ డివిజన్ అఖిలభారత పద్మశాలి అధ్యక్షులు ములుక సురేష్, 19వ డివిజన్ అఖిల భారత పద్మశాలి అధ్యక్షులు క్యాతం రంజిత్, మార్త ఆంజనేయులు, తుమ్మ జన్నయ్య, కుసుమ సారంగపాణి, రంగు శ్రీధర్, గడ్డం రమేష్, దూడం అనిల్, కోట సతీష్, కోమాకుల నాగరాజు,చిలగాని రమేష్, జోగు సాంబయ్య, కోట భాస్కర్, బొప్పరాతి నగేష్, కోట కనకారావు, బొప్పరాతి శ్రవణ్, గుత్తికొండ రవి, వడ్డేపల్లి శ్రీనివాస్, బింగిమహేష్, పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు,

